


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 21-03-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 187 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## మిత్రపక్షమే అన్యాయం చేయడం

# బాధాకరం



- ప్రత్యేక హోదా ఇప్పుడెందుకివ్వరు?
- ఇంటికొక పారిశ్రామికవేత్తను తయారుచేస్తాం
- ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు

హైదరాబాద్: విభజనతో నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌ను ఇంకా కష్టాల్లోకి నెట్టవద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రాన్ని అభ్యర్థించారు. రాష్ట్రం ఇప్పుడిప్పుడే కుదుటపడే సమయంలో సహకరిస్తారనుకుంటే నిరాదరణకు గురిచేశారని ఆరోపించారు. రాష్ట్రానికి సహకరిస్తుందనుకున్న మిత్రపక్షం అన్యాయం చేయడం బాధాకరమని వ్యాఖ్యానించారు. విభజన సరిగ్గా జరిగివుంటే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందేదని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే విభజన చట్టం హామీలు అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం వ్యవహార శైలిపై ఆయన మండిపడ్డారు. రాష్ట్ర విభజన సమయంలో ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పింది భాజపాయే కదా.. మరి ఇప్పుడెందుకు ఇవ్వరని సూటిగా ప్రశ్నించారు. అసెంబ్లీలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు.

విశాఖలో మూడేళ్లుగా భాగస్వామ్య సదస్సులు నిర్వహించామని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా నైపుణ్యాభివృద్ధి కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్టు చెప్పారు. టెక్స్‌టైల్ పాలసీలో సవరణలు తీసుకొస్తామన్నారు. ప్రత్యేక హోదా పదేళ్లపాటు అడిగింది భాజపాయే కదా.. మరి ఇప్పుడెందుకు వెనుకంజ వేస్తున్నారని చంద్రబాబు ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయాలని పార్లమెంట్‌లో అన్ని పార్టీలు అడుగుతుంటే విభజన హామీల అమలు అంశం చర్చకు రాకుండా అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. హోదా ఇస్తామని ఎన్నికల్లో మీరూ మేమూ చెప్పాం కదా మరెందుకు వెనక్కి వెళ్తున్నారని ప్రశ్నించారు.

పోలవరం ప్రాజెక్టు తాను తీసుకోలేదని, తాను అధికారంలోకి రాకముందే పోలవరం కాంట్రాక్టులు ఇచ్చారని చంద్రబాబు గుర్తుచేశారు. ఇప్పుడు పోలవరం విషయంలో కొందరు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఏడు మండలాలు ఇవ్వకపోతే సీఎంగా తాను ప్రమాణస్వీకారం చేయనని పట్టుబడితే తొలి కేబినెట్‌లో దానిపై ఆర్డినెన్స్ చేసిన సంగతిని ఈ సందర్భంగా చంద్రబాబు గుర్తుచేశారు. పోలవరం 5 కోట్లమంది ప్రజల ఆకాంక్ష అన్నారు. పోలవరం విషయంలో చేతులు పెట్టినవారి చేతులే కాలుతాయని హెచ్చరించారు. సున్నితమైన విషయాలపై ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు మాట్లాడితే రాష్ట్రానికి నష్టం జరుగుతుందన్నారు. కలలు కనండి కానీ చెడు కలలు కనొద్దని సూచించారు. ఏ విధంగా ఇక్కడి కొంతమంది కేంద్రానికి మద్దతిస్తారని, రాష్ట్రమంటే మీకు పడదా? అని ప్రశ్నించారు. రాష్ట్ర హక్కుల కోసం అడిగితే తనపై ఒక్కొక్కరిని ఎగదోసి దాడికి పంపిస్తారా? అని నిలదీశారు.

### ఇంటికొక పారిశ్రామికవేత్తను తయారుచేస్తాం

అనంతపురం జిల్లాను పారిశ్రామిక, ఆటోమొబైల్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. ఇంటికొక పారిశ్రామికవేత్తను తయారుచేయాలనేది తమ ప్రభుత్వ ఆకాంక్ష అన్నారు. ఓర్వకల్లు వద్ద మెగా ఇండస్ట్రీస్ హబ్ ఏర్పాటవుతోందని తెలిపారు. మొదటిప్రాధాన్యం వ్యవసాయానికి ఇచ్చామని, 2014-15లో వ్యవసాయ రంగంలో 3.5శాతం వృద్ధిరేటు ఉందని, దేశంలో వ్యవసాయ రంగంలో 0.2 శాతం వృద్ధిరేటు ఉందని తెలిపారు. వ్యవసాయ రంగంలో సుస్థిరతపై దృష్టిసారించినట్టు చెప్పారు. కాంగ్రెస్ పాలన అవినీతికి మారుపేరని, ఫోక్స్‌వ్యాగన్ వచ్చి ఉంటే రాష్ట్రం

తరువాయి 2లో

## సార్వభౌమత్వాన్ని కాపాడుకునేందుకు

# ఎంతటికైనా తెగిస్తాం

### చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్



బీజింగ్: దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకునేందుకు ఎలాంటి చర్యలకైనా సిద్ధమే అంటున్నారు చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్. తమ భూభాగంలో అంగుళం కూడా వదులుకునేది లేదని, అవసరమైతే ఇందుకోసం యుద్ధానికి కూడా సిద్ధమేనంటున్నారు.

జిన్‌పింగ్ ఇటీవలే రెండో పర్యాయం అధ్యక్షుడిగా ఎన్నికైన విషయం తెలిసిందే. మంగళవారం అక్కడి పార్లమెంట్ సమావేశాల ముగింపు సందర్భంగా దేశ ప్రజలను ఉద్దేశించి జిన్‌పింగ్ ప్రసంగించారు. ఈ సందర్భంగా భారత్ సహా సరిహద్దు దేశాలకు పరోక్షంగా హెచ్చరికలు చేశారు. చైనా నుంచి అంగుళం భూమి కూడా వదులుకోవద్దు. ఇది చైనా దేశం, ప్రజల బలమైన విశ్వాసం.

తరువాయి 2లో

# మోదీ అంటే ఇష్టం



హైదరాబాద్: ప్రధాని నరేంద్ర మోదీ అంటే వ్యక్తిగతంగా తనకు ఇష్టమేనని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. అయితే ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయని, ఆంధ్రప్రదేశ్‌లో జనం అభిప్రాయం మరో రకంగా ఉందన్నారు. అందుకే ఏపీలో బీజేపీ బాగా బలహీనపడిందన్నారు. తాజాగా ఎన్డీటీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో పవన్ తన మనసులోని మాట బయటపెట్టారు. జనం కోసమే తాను ఇప్పుడు మాట్లాడుతున్నానని, జనం సమస్యలపై పోరాడుతానని చెప్పుకొచ్చారు. కాగా, ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేసిన పవన్‌పై టీడీపీ నేతలు ముప్పేట విమర్శల

తరువాయి 2లో

## ఒక్కరోజులోనే

# పవన్ మాట మార్చారెందుకు?

- చంద్రబాబు పాలనకు మార్కులు వేయడానికి ఆయనెవరు?
- ఆధారాలు లేని ఆరోపణలు వద్దు
- మంత్రి నారా లోకేశ్



అమరాతి: నాలుగేళ్లలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి హైదరాబాద్‌లో కూర్చున్న వారికి ఏం తెలుస్తుందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. అమరావతిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తనపై సీబీఐ విచారణ జరగనుందని ఎవరో అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తాను తాత ఎన్టీఆర్, నాన్న చంద్రబాబుకు చెడ్డపేరు తీసుకురానని స్పష్టం చేశారు. శేఖర్‌రెడ్డికి తనకు సంబంధాలు ఉన్నాయని ఆరోపణలు చేసిన పవన్.. ఒక్కరోజులోనే ఎందుకు మాట మార్చారని ప్రశ్నించారు.

8 ఏళ్లుగా తన ఆస్తులు

తరువాయి 2లో

## జగన్, పవన్

# మోదీకి కోవర్టులు

- 'హోదా'పై పొంతనలేని మాటలు
- ఏపీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



విజయవాడ: జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. రెండు రాష్ట్రాల సీఎంలకు పవన్ మార్కులేస్తున్నారని, అసలు ఆయన మార్కెలెవరికి కావాలి? అని పేర్కొన్నారు. వైకాపా అధినేత జగన్, పవన్ మోదీకి కోవర్టులుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తెదేపా అవిశ్వాసానికి మద్దతు ఇస్తుంటే.. దానికి భిన్నంగా మాట్లాడుతున్నారని ఆక్షేపించారు. కేంద్రం రాసిచ్చిన స్క్రిప్టునే పవన్ చదివి వినిపించారని తెలిపారు. మొన్నటి మాటలకు, నేటి మాటలకు స్పష్టమైన తేడా ఉందన్నారు. ప్రధాని మోదీ ప్రత్యేక హోదా హామీ ఇవ్వలేదని పవన్ అనడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఏపీ భాజపా మేనిఫెస్టోలో ప్రత్యేక హోదా

తరువాయి 2లో



# లోక్‌సభ వాయిదా

- అన్నాడీఎంకే, తెరాస సభ్యుల ఆందోళన
- అవిశ్వాస తీర్మానాలపై జరగని చర్చ

దిల్లీ: లోక్‌సభ బుధవారానికి వాయిదా పడింది. మంగళవారం ఉదయం సభ ప్రారంభం కాగానే అన్నాడీఎంకే, తెరాస సభ్యులు ఆందోళన చేపట్టడంతో

తరువాయి 2లో




## జనబలంతోపాటు

# దైవబలం కూడా అవసరం

### మరింత అభివృద్ధి దిశగా నూకాంబికా దేవాలయం



అమరావతి/ అనకాపల్లి: సృష్టిలో ప్రతీ ఒక్కరి ఎదుగుదలకు జనబలంతో పాటు దైవబలం కూడా అవసరమని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలియజేశారు. ఉత్తరాంధ్ర జిల్లాలలతో పాటు పక్క రాష్ట్రాల ఆరాధ్య దేవత, అనకాపల్లిలో కొలువైయున్న శ్రీ శ్రీ నూకాంబికా అమ్మవారి ఆలయం దినదినాభివృద్ధి చెందుతోంది. అనకాపల్లి ఎమ్మెల్యేగా గెలుపొందిన పీలా గోవింద సత్యనారాయణ హయాంలో అమ్మవారి ఆలయం మరింత హంగులతో సర్వాంగ సుందరంగా ప్రతీ వేడుక శాస్త్రోక్తంగా జరుపుకుంటున్నారు. ఇందులో భాగంగా కొత్త అమావాస్య మరియు ఉగాది సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ విషయమై మంగళవారం రాష్ట్ర రాజధాని అమరావతిలో సీఎం చంద్రబాబు నాయుడును ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ కలిసి అమ్మవారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని సీఎం చంద్రబబాబుకు అందజేశారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రగతికి స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనకు మీరు చేస్తున్న కృషికి అమ్మవారి కృపాకటాక్షాలు ఉండాలని, మీ ఆరోగ్యం చల్లగా ఉండాలని ఆ తల్లిని తాను ప్రార్థించి ప్రత్యేక పూజలు ఒనరించినట్లు పీలా గోవింద్ సత్యనారాయణ తెలిపారు. అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ అనకాపల్లి నూకాంబికా అమ్మవారు చాలా మహిమగల వారని, తాను చాలా ఆనందంతో రెండు సార్లు అమ్మవారి గుడికి వచ్చానని సీఎం చంద్రబాబు తెలియజేశారు. అమ్మవారి గుడి అభివృద్ధిపట్ల మీరు చేస్తున్న కృషి అమోఘమైనదని ఎమ్మెల్యే పీలా గోవిందును అభినందించారు. కోవెల అభివృద్ధి పనులు పూర్తయిన తరువాత అమ్మవారి దర్శనానికి వస్తానని సీఎం హామీ ఇచ్చారు. అనంతరం ప్రస్తుత పరస్థితుల పట్ల అనకాపల్లి రాజకీయాల గురించి, పార్టీ పరిస్థితి గురించి అన్ని విషయాలు అడిగి తెలుసుకున్నారు. అనకాపల్లిలో టీడీపీ క్యాడర్ చాలా బలంగా ఉందని రాబోవు

తరువాయి 2లో

## నేటితో ముగిసిన

# శ్రీ దేవీ దండుమారమ్మ పూజా మహోత్సవాలు





విజయనగరం : జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించిన శ్రీ దేవీ దండుమారమ్మ మహోత్సవాలు మంగళవారంతో ముగిశాయి. ఈ మహోత్సవాల ప్రారంభం నుండి పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకొని, మొక్కులు చెల్లించుకొని తరించారు. ప్రారంభ వేడుకల్లో జిల్లా ఎస్పీ జి. పాలరాజు, ఆయన సతీమణి లావణ్య పాలరాజు, అదనపు ఎస్పీ అట్టాడ వెంకట రమణ, ఎఆర్ డిఎస్పీ ఎ.హనుమంతు దంపతులు పాల్గొని, ప్రత్యేక పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేద పండితులు వుల్లాభట్ల రాంమ్మూర్తి శర్మ, ఆయన శిష్య బృందం, ఆలయ అర్చకులు శ్రీనివాస ఆచార్యులు అమ్మవారి మహోత్సవ వేడుకల్లో పాల్గొని వినాయక పూజ, పుణ్యాహవచనం, అంకురార్పణ, కలశ స్థాపన, సహస్ర కుంకుమార్చన, చండీ పారాయణ, విశేష హెూమాలు, నీరాజన మంత్ర పుష్పములను నిర్వహించారు. వేద పండితులు వుల్లాభట్ల రాంమ్మూర్తి శర్మ, ఆయన శిష్య బృందం, ఆలయ అర్చకులు శ్రీనివాస ఆచార్యులు నిర్వహించారు. చిత్ర, విచిత్ర వేషాలతోను, సాముగారడీలతో, బిందెల డ్యాన్స్, కోలాటాలు, ప్రత్యేక కాళికా వేషంతో అద్భుతమైన బాణాసంచాతో దండుమారమ్మ ఊరేగింపు ముగిసింది. పండగ మహోత్సవాలు సందర్భంగా నిర్వహించిన సీతారామ కళ్యాణం బుర్రకథ, క్రియేటర్స్ డ్యాన్స్ బేబీడ్యాన్స్ కార్యక్రమాలు భక్తులను అలరించాయి. ఈ నెల 24న మద్యాహ్నం అన్న సమారాధన నిర్వహించనున్నట్లుగా ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మహోత్సవ ముగింపు వేడుకల్లో జిల్లా ఎస్పీ జి. పాలరాజు, అదనపు ఎస్పీ అట్టాడ వెంకట రమణ, ఎఆర్ డిఎస్పీ ఎ.హనుమంతు, ఆర్ఐలు శ్రీహరిరావు, రామకృష్ణ, శంకరరావు, రమేష్, ఆర్ఎస్ఐలు శ్రీనివాసరావు, వెంకటరావు, నర్సింగరావు, మురళిధర్, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# క్షయవ్యాధి నివారణ అవగహన ర్యాలీ



కంచరపాలెం : జివిఎంసి 40 వ వార్డు పరిది వివిద ప్రాంతల్లో ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా క్షయ నివారణ సంస్థ విశాఖపట్నం జిల్లా వారి సౌజన్యంతో వరల్డ్ విజన్ ఇండియా -ప్యాక్ట్ ప్రాజెక్ట్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం అవగహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హజరైన జిల్లా క్షయ నివారణ అధికారిణి డాక్టర్ డాక్టర్ వసుందర మాట్లాడుతూ వ్యాది లక్షణాలను వివరించారు . ముఖ్యంగా చిన్నపిల్లల్లో క్షయ వ్యాది లక్షణాలు బరువు తగ్గడం పెరగడం , నిరంతరం గ దగ్గు రావటం, రాత్రి వేళల్లో జ్వరం రావటం , నొప్పిలేని కణితి , ఆయాసం, ఆకలి లేకపోవడం , కీళ్ళ నొప్పులు పొట్ట ఉబ్బరం వాపు, తరచు వాంతులు వాంతులు రావడం, తరచు తలనొప్పి మూర్చ, అదే విదంగా పెద్ద వాళ్లలో వ్యాది లక్షణాలు నిరంతరం దగ్గు, కళ్లెలో తెమడ రక్తం పడటం , ఛాతి నొప్పి, బరువు తగ్గడం , ఆకలి మందగించడం , సాయంత్ర వేళల్లో జ్వరం , రాత్రి సమయంలో చెమటలు పట్టడం వ్యాది లక్షణాలన్నారు . ఇంటువంటి లక్షణాలు ఉన్న వారు తక్షణ సమీప ప్రభుత్వ ఆస్పత్రిలో పరిక్షలు నిర్వహించుకొని తగిన చికిత్స పొందాలని ఈ సందర్భంగా ఆమే సూచించారు. కార్యక్రమంలో బాగంగా క్షయ వ్యాది బారిన పడి 6 నెలలు సక్రమంగా మందులు వాడి పూర్తిగా కోలుకున్న చిన్నారులకు ఆమే బహుమతులు అందజేశారు .

అంతకు ముందు కార్యక్రమాన్ని వరల్డ్ విజన్ ఇండియా -ప్యాక్ట్ ప్రాజెక్ట్ మేనెజర్ చాణిక్య జండా ఊపి కార్యక్రమాని ప్రారంబించారు .కార్యక్రమంలో కమ్యునిటీ హెల్త్ కోఆర్డినేటర్ లు టి.మురళీ , బి.ప్రవీణ్ కుమార్ , ఎం .ఒ .టి.సి డాక్టర్ సురేష్ బాబు, జివిఎంసి మిషన్ కోఆర్డినేటర్ రమేష్ ఎస్‌టి.ఎస్ రామకృష్ణ , ఎస్ .టి.ఎల్ .ఎస్ శరత్ , గోపినాధ్ టి.బి.హెచ్ .వి మణి , ఎ .శ్రీదేవి వార్డు శనేటరి ఇనస్పెక్టర్ రమణ , బిజెపి వార్డు నాయకుడు కాళ్ళ ఆదిబాబు స్థానిక మహిళలు వివిద పాటశాల ల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 27న జిల్లా బాడీ బిల్డింగ్

# ఛాంపియన్ పోటీలు

విజయనగరం: జిల్లాలో బాడీ ఫిట్‌నెస్ బాడీబిల్డింగ్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీన జిల్లా స్థాయి ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహిస్తున్నామని జిల్లాలో ఉన్న అన్ని జిమ్‌లనుంచి , సంఘాల నుంచి క్రీడాకారులు పాల్గొనాలని సంఘ జిల్లా గౌరవ అధ్యక్షులు రెడ్డి శంకరారరావు తెలిపారు. ఈ పోటీలు ఆరు కేటగిరీల్లో ఉంటాయన్నారు. రాష్ట్ర స్థాయి పోటీల ఎంపికలో భాగంగా జరిగే ఈ పోటీలకు ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. ఏప్రియల్ 20వ తేదీన రాష్ట్రస్థాయి, 21వ తేదీన జాతీయ స్థాయి పోటీలు ఉంటాయని పేర్కొనానరు. జిల్లా స్థాయి పోటీలకు సంఘ రాష్ట్ర అధ్యక్షులు సాల్మన్ రాజు, డి.ఎస్.ఓ. జిల్లా ఎస్పీ హాజరౌతారని తెలిపారు.

# 23న వాలీబాల్, కబడ్డీ పోటీలు

నర్సీపట్నం : క్రాంతి సాంస్కృతి, గ్రామీణ అభివృద్ధి సంఘం, నెహ్రూ యువ కేంద్రం విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో ఈ నెల 23న గొలుగొండ మండలం కేడిపేటలో వాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు క్రాంతి సాంస్కృతిక, గ్రామీణ అభివృద్ధి సంఘం సెక్రటరీ ముమ్మారెడ్డి వెంకటేశ్వర్లు(బుజ్జి) అన్నారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. వివరాలకు 9666776555 నెంబరులో తనకు గానీ, గొలుగొండ మండల జెడ్పీటీసీ చిటికెల తారకవేణుగోపాల్ 9493414353 నెంబర్లకు సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

## డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ విఆర్ఎలు ధర్నాకు హాజరుకారు


నాతవరం : ఈ నెల 22న సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విఆర్ఎల ధర్నాకు డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ విఆర్ఎలు హాజరు కావడం లేదని జిల్లా డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ విఆర్ఎల సంఘం అధ్యక్షులు వి.శ్రీదర్ తెలిపారు. డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ విఆర్ఎ అసోసియేషన్‌కు ఎటువంటి సంబంధం లేదన్నారు. కావున డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ కలిగిన విఆర్ఎలు ఎవరూ పాల్గనరన్నారు. ఎందువలన అంటే తమ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామని, ప్రభుత్వం తమ సమస్యలపై సానుకూలంగా ఉందని చెప్పారు. త్వరలోనే తమ సమస్యలు పరిష్కారం అవుతాయనే ఆశాభావంతోనే ఈ ధర్నాలో పాల్గనటం లేదని తెలియజేశారు.

## సంఘటిత పోరాటం ద్వారానే

# యాదవుల సమస్యలు పరిష్కారం



విజయనగరం : రాష్ట్ర వ్యాప్తంగా యాదవుల సమస్యల పరిష్కారం సంఘటిత పోరాటం ద్వారా మాత్రమే సాధ్యం అవుతుందని యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్త పర్యటనలో భాగంగా మంగళవారం ఆయన విజయనగరం వచ్చారు. ఈ సందర్భంగా పట్టణంలోని కొత్తపేట యాదవ సంక్షేమ సంఘం కళ్యాణ మండపంలో జరిగిన ప్రత్యేక కార్య క్రమంలో ఆయన యాదవ హక్కుల పోరాట సమితి దైనందిని (డైరీ)ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమితి దైనందిని విడుదల కార్యక్రమం ఏటా రాష్ట్ర వ్యాప్తంగా చైత్రమాసంలోనే ఆవిష్కరించ డం జరుగుతుందన్నారు. ప్రభుత్వం యాదవు లకు జీవాల కొనుగోలుకు స్వల్పకాలిక రుణాలను అందించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్థికంగా వెనుకబడిన యాదవులకు ప్రభుత్వం పక్కా ఇళు ్లను నిర్మించాలని, రాజకీయంగా ఎదిగేందుకు వీలుగా ఎన్నికల్లో సీట్లును జనాభా ప్రాతిపదికన కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. సమితి జిల్లా అధ్యక్షుడు ఇశరపు శేఖర్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు తురాల శ్రీనివాస్‌యాదవ్, కోశాధికారి బొర్రా జగ్గారావు, ప్రతినిధులు అశోక్, కె.రాజు తదితరులు పాల్గొన్నారు.



**దొండపర్తి పరదేశమ్మ ఆలయం వద్ద మంగళవారం 15వవార్డు అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమం జరిగింది. 15, 31, 44వ వార్డుల ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ శివప్రసాద్, నాగేంద్ర, కోటేశ్వరరెడ్డి, శంకరరావు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.**

# విజ్ఞానానికి గ్రంధపఠనం అవసరం



విజయనగరం : విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు గ్రంధ పఠనం ఎంతో అవసరమని జిల్లా వయోవృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కె.పి. ఈశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం సంఘ సర్వసభ్య సమావేశంలో భాగంగా సంఘ కార్యాలయంలో ప్రతి నిధుల సౌలభ్యం కోసం గ్రంధాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్ఞానాన్ని పెంపొందించే గ్రంధాలు, వర్తమాన విషయాలనను అందించే వార్తాపత్రికలు అన్ని వయసులవారు చదవాలని సూచించారు. జిల్లా వయోవృద్ధుల సంఘ కార్యాలయంలో గ్రంధాలయాన్ని ఏర్పాటు చేసేందుకు వేలుగా 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మున్సిపల్ మాజీ కౌన్సిలర్, ధార్మికవేత్త అయిన మేకా కాశీవిశ్వేశ్వరుడు అందించారన్నారు. సంఘ కార్యాలయానికి నిత్యం సాయంత్రం వేళల్లో వచ్చే ప్రతినిధులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వయోవృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై జిల్లా అధికారుల సమన్వయంతో పనిచేస్తున్నామన్నారు. వయోవృద్ధులను నిర్లక్ష్యానికి గురిచేసి, సక్రమంగా సేవలు అందించని కుమారులు, కుమార్తెలపై తమకు సమాచారం అందిస్తే జిల్లా న్యాయ, పోలీసు అధికారుల దృష్టికి తీసుకువచ్చి చట్టపరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి గిడుతూరి పైడితల్లి, ప్రతి నిధులు మేకా కాశీవిశ్వేశ్వరుడు, అల్లంకి బసవమూర్తి, పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం

విజయనగరం: పట్టణంలోని శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద స్వామి వారి ఆలయ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గం ఆలయ అనువంశక ధర్మకర్త పట్నా యోగేశ్వర బ్రహ్మ ఆధ్వర్యంలో మంగళారం జరిగింది.

మొదటి పేజీ తరువాయి

# సార్వభౌమత్వాన్ని కాపాడుకునేందుకు ఎంతటికైనా తెగిస్తాం

మా దేశ సార్వభౌమత్వాన్ని, ప్రాదేశిక సమగ్రతను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దేశ ప్రజల ఆకాంక్ష కూడా ఇదే. చైనాను విడగొట్టాలని ఎవరైనా ప్రయత్నం చేస్తే ఎలాంటి చర్యలకైనా సిద్ధమే. ప్రపంచ దేశాల్లో మా స్థానాన్ని తిరిగి పొందడం కోసం యుద్ధానికైనా వెనుకాడం అని జిన్‌పింగ్ అన్నారు.

చైనా, భారత్ మధ్య ఏళ్ల తరబడి సరిహద్దు వివాదాలు నడుస్తున్న విషయం తెలిసిందే. అరుణాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలు తమ భూభాగంలోనివేనని చైనా ఆరోపణ. ఇదే కాకుండా తూర్పు చైనా సముద్రం, దక్షిణ చైనా సముద్రంపై కూడా అధికారం తమదేనని డ్రాగన్ దేశం వాదిస్తూ వస్తోంది. తైవాన్ దేశం కూడా చైనాలో భాగమేనని చెబుతోంది. తాజాగా ఈ వాదనలను నేడు జిన్‌పింగ్ తన ప్రసంగంలో మరోసారి పునరుద్ఘాటించారు.

ఇటీవల జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో జిన్‌పింగ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంతేగాక.. అధ్యక్షుడు రెండు పర్యాయాలు మాత్రం పదవిలో కొనసాగే పరిమితిని ఎత్తేస్తూ చైనా చట్టంలో సవరణలు చేశారు. దీంతో జిన్‌పింగ్ అధ్యక్షుడిగా జీవితకాలం కొనసాగేందుకు మార్గం సుగమమైంది.

## మోదీ అంటే ఇష్టం

దాడిచేస్తున్నారు. బీజేపీ డ్రామాలో భాగంగానే పవన్.. టీడీపీ నేతలపై, ప్రభుత్వంపై ఆరోపణలు చేశారని మండిపడుతున్నారు. బీజేపీతో పవన్ ములాఖత్ అయ్యారని, వైసీపీ, బీజేపీ, పవన్ ముగ్గురూ కుమ్మక్కై టీడీపీపై కుట్రలు చేస్తున్నారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు.

## మిత్రపక్షమే అన్యాయం చేయడం బాధాకరం

ఆటోమొబైల్ హబ్‌గా మారి ఉండేదని అభిప్రాయపడ్డారు. రాష్ట్రాభివృద్ధికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. రాష్ట్రంలో 533 పరిశ్రమలు ఏర్పాటయ్యాయని, ఈ పరిశ్రమల్లో 2,64,792 మందికి ఉపాధి అవకాశాలు లభించినట్టు వివరించారు. ఎంఎస్ఎంఈ రంగంలోనూ విస్తృతంగా ఉపాధి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. భవిష్యత్తులో 14లక్షల మందికి ఉద్యోగాలు లభిస్తాయని వెల్లడించారు. అనంతపురం జిల్లా ఎడారిగా మారుతుందని ప్రచారం చేశారని, ఆ జిల్లాను సస్యశ్యామలం చేయబోతున్నామన్నారు.

సభ బుధవారానికి వాయిదా

హోదాపై చంద్రబాబు ప్రసంగం అనంతరం సభను రేపటికి వాయిదా వేస్తున్నట్టు సభాపతి కోడెల శివప్రసాద్ ప్రకటించారు.

## ఒక్కరోజులోనే పవన్ మాట మార్చారెందుకు?

బహిరంగంగా ప్రకటిస్తున్నానని.. అంతకు మించి ఎక్కువ ఆస్తులుంటే వారే తీసుకోవచ్చని లోకేశ్ సవాల్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాలుగేళ్లుగా అమరావతిలో ఉండి రాష్ట్రాభివృద్ధి కోసం పాటుపడుతుంటే విమర్శలు చేస్తారా? అని మండిపడ్డారు. చంద్రబాబుకు రెండున్నర మార్కులు వేయడానికి పవన్ కల్యాణ్ ఎవరని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో ఉండేవారికి ఆయన పడుతున్న కష్టం ఎలా తెలుస్తుందని నిలదీశారు. రాజధాని లేని రాష్ట్రానికి ఒక రూపు తీసుకొస్తోంది ఎవరు? 8 శాతం ఉన్న వృద్ధిరేటును 12 శాతానికి తీసుకొచ్చింది ఎవరు? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో 16వేల కిలోమీటర్ల సీసీ రోడ్ల నిర్మాణం వారికి కనబడటం లేదా? పోలవరం టెండర్లలో అవినీతి ఉంటే నిరూపించాలని సవాల్ చేశారు. చంద్రబాబు పడే కష్టాన్ని విమర్శిస్తుంటే తెదేపా కార్యకర్తగా ఎంతో బాధపడ్డానని లోకేశ్ తెలిపారు. బహిరంగ సభలో ఆధారాలు లేని ఆరోపణలు చేస్తే వాటికి విలువేం ఉంటుందన్నారు. పవన్ ఆరోపణలపై పరువు నష్టం దావా వేస్తారా? అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. ఆది పార్టీ నిర్ణయమని లోకేశ్ పేర్కొన్నారు.

## జగన్, పవన్ మోదీకి కోవర్టులు

అంశాన్ని పెట్టారని ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు గుర్తుచేశారు. మోదీకి వ్యతిరేకంగా పవన్ ఎందుకు ఒక్కమాట కూడా మాట్లాడలేదని ప్రశ్నించారు. పోలవరం నిర్మాణం జరగకూడదనే అభిప్రాయం పవన్ మాటల్లో కనబడుతోందన్నారు. పోలవరం కాంట్రాక్టర్లను కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ నియమించారని చెప్పారు. మిత్రపక్షంగా పవన్ లేవనెత్తిన అంశాలను పరిష్కరించేందుకు సీఎం చంద్రబాబు కృషిచేశారని చెప్పారు. ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా పవన్ మాట్లాడటం సరికాదన్నారు

## జనబలంతోపాటు దైవబలం కూడా అవసరం

ఎన్నికల్లో తామంతా కష్టించి పని చేసి రాబోయే కాలంలో కూడా మీరే సీఎం అయ్యేందుకు తీవ్రంగా కృషి చెయ్యగలవాడనని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, టిడిపి అధ్యక్షుడు కళా వెంకటరావు, విశాఖ అర్బన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మళ్ళ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## లోక్‌సభ వాయిదా

స్పీకర్ సుమిత్రా మహాజన్ సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. గంట వాయిదా అనంతరం తిరిగి ప్రారంభమైన లోక్‌సభలో సభ్యుల ఆందోళన మధ్యే స్పీకర్ సుమిత్రా మహాజన్ ప్రశ్నోత్తరాలు చేపట్టారు. అనంతరం ఇరాక్‌లో 39 మంది భారతీయుల హత్యకు సంబంధించి విదేశాంగ శాఖ మంత్రి సుష్మాస్వరాజ్ ప్రకటన చేశారు. సభ్యుల నినాదాల మధ్యే సుష్మ ప్రకటన కొనసాగించారు. ఇరాక్‌లో నిర్బంధానికి గురైన 39మంది భారతీయులు హత్యకు గురయ్యారని ప్రకటించేందుకు చింతిస్తున్నా. వారు చనిపోయినట్లు ఆధారాలు లేకుండా ప్రకటించలేమని గతంలో సభలో పేర్కొన్నాం. ఆధారాలు లేకుండా ప్రకటిస్తే అది పెద్ద పాపం అవుతుంది. ఆధారాలు ఉన్నందునే ఇప్పుడు ప్రకటిస్తున్నా అని సుష్మాస్వరాజ్ పేర్కొన్నారు.

అనంతరం తెదేపా, వైకాపా ఇచ్చిన అవిశ్వాస తీర్మానాలను అన్నాడీఎంకే, తెరాస సభ్యుల ఆందోళన మధ్యే స్పీకర్ సభలో చదివి వినిపించారు. అవిశ్వాస తీర్మానాలకు మద్దతుగా సభ్యులు లేచి నిలబడేందుకు అవకాశం ఇవ్వాలని ఆందోళన చేస్తున్న ఎంపీలను స్పీకర్ కోరారు. సభ సజావుగా సాగితే అవిశ్వాస తీర్మానాలపై చర్చ చేపట్టవచ్చవని ఎంత చెప్పినా అయినప్పటికీ వారు వినిపించుకోలేదు. ఎవరి స్థానాల్లో కూర్చోవాలని, శాంతియుతంగా ఉండాలని స్పీకర్ విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదు. దీంతో సభను రేపటికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ సుమిత్రా మహాజన్ ప్రకటించారు.

# నా వ్యాఖ్యల్ని తప్పుగా అన్వయించారు: పవన్

అమరావతి: హేతుబద్ధత లేని రాష్ట్ర విభజనతో నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదాతో పాటు చట్టంలో పేర్కొన్న హామీలన్నింటినీ నెరవేర్చాలని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ డిమాండ్ చేశారు. నిన్న జాతీయ మీడియా ఇంటర్వ్యూలో తాను చేసిన వ్యాఖ్యల్ని తప్పుగా అన్వయించారని పేర్కొంటూ పవన్ కల్యాణ్ మంగళవారం సాయంత్రం ఓ ప్రకటన విడుదల చేశారు. ఇలాంటి సున్నితమైన సమయంలో అభిప్రాయాలను ఎవరూ వక్రీకరించొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు ఏది అవసరమో, ఏవి ఇస్తామని మాటిచ్చారో అవి కేంద్ర ప్రభుత్వం తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. ప్రత్యేక హోదా, చట్టప్రకారం రావాల్సిన నిధుల విషయంలో తాను చెప్పిన మాటలను తప్పుగా అన్వయించారని పేర్కొన్నారు. ప్రజలు, జనసేన కార్యకర్తలు ఈ విషయాన్ని ఇప్పటికే గుర్తించి అర్థం చేసుకున్నారని తెలిపారు. రాష్ట్రానికి నిధులిస్తే సరిపోతుందని తానెప్పుడూ చెప్పలేదని, నిన్న ప్రసారమైన ఇంటర్వ్యూలో ప్రత్యేక హోదా విషయంలో తాను చెప్పిన అభిప్రాయాలను పత్రికలు, ప్రసార మాధ్యమాలు వక్రీకరించాయన్నారు.

రాష్ట్రానికి ప్రత్యేక హోదాతో పాటు ఆర్థికపరమైన అన్ని నిధులూ ఇవ్వాలని తాము డిమాండ్ చేస్తున్నామని పవన్ తన ప్రకటనలో స్పష్టంచేశారు.

# ప్రత్యేక హోదాపై చర్చ జరగాల్సిందే

దిల్లీ: పార్లమెంట్‌లో ప్రస్తుతం నెలకొన్న సంక్షోభానికి ప్రభుత్వానిదే బాధ్యతని కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు గులాంనబీ ఆజాద్ ఆరోపించారు. విపక్షాల ఆందోళనలు నిరంతరాయంగా సాగుతున్నా పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నం చేయలేదని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా సహా దేశ ప్రయోజనాలతో కూడిన పలు అంశాలపై సభలో చర్చ జరగాల్సిందేనని ఆజాద్ స్పష్టం చేశారు.

# గీతం పవర్ ఎనర్జీ సొసైటీ ఆధ్వర్యంలో 'ఎలక్ట్రికా 2018'




సాగర్‌నగర్ :గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ కు అనుబంధంగా గల పవర్ అండ్ ఎనర్జీ సొసైటీ, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా) సంయుక్తంగా 'ఎలక్ట్రికా - 2018' పేరిట మంగళవారం ఒక రోజు సాంకేతిక ఉత్సవాన్ని నిర్వహించాయి. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ సభకు విశాఖ స్టీల్ ప్లాంట్ థర్మల్ విద్యుత్ కేంద్రం అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అజిత్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. దేశంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాల పరిస్థితిని, విద్యుత్ ఉత్పాదన, పంపిణీలో ఎదరవుతున్న సవాళ్ళు వివరించారు. సాంకేతిక ఉత్సవంలో భాగంగా విద్యార్థులకు వివిధ వర్క్‌షాప్‌లను, నూతన ఆవిష్కరణలపై పేటెంట్ పొందడం గూర్చిన వివరాలను తెలియజేశారు. కార్యక్రమంలో ఇఇఇ విభాగం అధిపతి ప్రొఫెసర్ జి.వి.ఆర్.కెశాస్త్రి, ఫ్యాకల్టీ సలహాదారు కె.అరవింద్ కుమార్, బి.శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గీతం లో 'రెడ్ హ్యాట్ అకాడమీ' ఏర్పాటుకు ఎంఓయు




సాగర్‌నగర్ : ఇంజనీరింగ్ విద్యార్థులకు వెబ్ ఆధారిత సాంకేతిక శిక్షణను అందించే 'రెడ్ హ్యాట్' సంస్థ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం లో విద్యార్థులకు ప్రయోజనం కలిగించే విధంగా 'గీతం రెడ్ హ్యాట్ అకాడమీ' ని నెలకొల్పడానికి ముందుకు వచ్చింది. ఈ మేరకు మంగళవారం విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్ఎస్‌ప్రసాదరావు సమక్షంలో రెడ్‌హ్యాట్ సంస్థ అధికారి శిరీష్ పాండే, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్ అవగాహనా ఒప్పందం పై సంతకాలు చేశారు. కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ కె.తమ్మిరెడ్డి, గీతం ప్రొ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, యుజిసి వ్యవహారాల విభాగం డైరక్టర్ ప్రొఫెసర్ సిహెచ్ రామకృష్ణ, రెడ్ హ్యాట్ సంస్థ ప్రతినిధులు షణ్ముఖ శ్రీనివాస్, ఎ.శిరీష, నిత్యానంద్ తదితరులు హాజరయ్యారు.

# ఆర్ఐఎన్ఎల్ ఉద్యోగులు నూతన సామర్థ్యాలను కల్గి ఉన్నారు




గాజువాక: విశాఖ స్టీల్ ప్లాంట్ ఆర్ఐఎన్ఎల్ ఉద్యోగులు అపారమైన సామర్థ్యాన్ని, పోటితత్వాన్ని కల్గి ఉన్నారని, ఉత్పాదకతను మెరుగు పర్చకోవడంలో నైపుణ్యంగా వ్యవహరిస్తూ సంస్థకు మంచి పేరు, కీర్తిని తెచ్చిపెడుతున్నారని సంస్థ సి.యం.డి పి.మధుసూధన్ పేర్కొన్నారు. మంగళవారం ఉక్కునగరంలోని మల్టిపర్పస్ హాల్‌లో నిర్వహించిన క్వాలిటీ సర్కిల్స్, సూచన పథకం, '5ఎస్' యొక్క వార్షిక గుర్తింపు ఫంక్షన్‌లో ఉక్కు ఉద్యోగులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ సృజనాత్మకంగా ఆలోచించడం వలన నైపుణ్యం స్థాయిలు మెరుగు పడతాయని తద్వారా మానవ వనరులకు ఎంతో ఉపయోగమని అన్నారు. సృజనాత్మక ఆలోచనలతో ఉన్న ఉద్యోగులు చురుకైన ప్రమేయం వలన సంస్థ యొక్క లక్ష్యాలను సాధించడానికి సహాయపడుతుందని అన్నారు. ఉత్తమ క్యూసిజట్టు, ఉత్తమ క్యూసి ఫెసిలిటేర్స్, క్యూసి సమన్వయకర్త, ఉత్తమ క్యూసీ విభాగాలు, ఉత్తమ 5ఎస్ విభాగాల సమన్వయ కర్తలను ఆయన అభినందిచారు. సంస్థ పురోభివృద్ధికి మరింత కృషి చేయాలని సూచించారు. అనంతరం ఐసిక్యూ సిసి అవార్డులను విజేతలకు అందజేసారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల డైరెక్టర్లు పి.సి.మహపాత్ర,పి..రేచౌదరి, కె.సి.దాస్, వేణుగోపాల్, పి.కె.రథ్, ఇ.డి, ఓ.ఆర్ రమణి, హెచ్ఓడిలు సీనియర్ ఆఫీసర్స్, యూనియన్ ప్రతినిధులు, కో-ఆర్డినేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

# రూ 483 కోట్లతో ఏయూ బడ్జెట్

## మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం

ఆంధ్రవిశ్వవిద్యాలయం : వార్షిక బడ్జెట్‌ను రూ 483 కోట్ల రూపాయలతో వర్సిటీ పాలకమండలి ఆమోదించింది. సోమవారం సాయంత్రం విజయవాడలో జరిగిన ఏయూ పాలక మండలి సమావేశలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దీనిలో భాగంగా 2018-19 ఆర్థిక సంవత్సరానికి వర్సిటీ వార్షిక బడ్జెట్‌ను 483.91 కోట్లతో తయారు చేశారు. వర్సిటీ అంతర్గత నిధుల నుంచి 170 కోట్లు సమూర్చుకోవలసి ఉంది. పభ్రుత్వం బ్లాక్ గ్రాంట్‌రూపంలో రూ 313 కోట్లు అందించనుంది. వీనికి సంబందించిన వివరాలను ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు తెలియజేశారు.

ప్రధానంగా వర్సిటీలో రీసెర్చ్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇంజనీరింగ్ కళాశాలలో న్యూ క్లాస్‌రూమ్ కాంప్లెక్స్ నిర్మాణం, విజయనగరం పీజీ కేంద్రంలో విద్యార్థిని, విద్యార్థులకు వేర్వేరుగా వసతిగృహాలు నిర్మాణం, నార్త్ క్యాంపస్‌లో జిమ్నాజియం నిర్మాణం, ఇంజనీరింగ్ కళాశాల క్రీడా మైదానాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయనున్నారు.

విద్యుత్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సౌర, ప్రత్యామ్నాయ ఇంధన వనరులను అన్వేషించే దిశగా పయనిస్తారు. ప్రభుత్వ అనుమతితో తాతాలిక విధానంలో పనిచేస్తున్న ఉద్యోగులను క్రమబద్దీకరించనున్నారు.

సమావేశంలో రెక్టార్ ఆచార్య కె.గాయిత్రి దేవి, రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు, ఉన్నత విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి ఆదిత్య నాథ్‌దాస్, కాలేజియేట్ విద్యా కమీషనర్ సుజాత శర్మ, సభ్యులు ఆచార్య ఎం.పస్రాద రావు, జి.శశిభూషణ రావు, కె.రామ్మోహన రావు, ఎన్.బాబయ్య, సురేష్ చిట్టినేని, డాక్టర్ పి.సోమనాథ రావు తదితరులు పాల్గొన్నారు.

## భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు సింహాద్రి అప్పన్నగా నామకరణం చేయాలి



**'సాక్షి' బ్రాంచ్ మేనేజర్‌కు కరపత్రాన్ని అందజేస్తున్న నారాయణస్వామి**

విశాఖపట్నం : బోగాపురంలో నిర్మించ తలపెట్టిన ఎయిర్‌పోర్టుకు సింహాద్రి అప్పన్న పేరును నామకరణం చేయ్యాలని మాధవధార సింహాద్రి అప్పన్న సమైఖ్య సభ్యలు సాక్షి దిన పత్రిక బ్రాంచ్ మేనేజర్ కె. రేవతికుమార్‌కు సమైక్య సభ్యులు ముద్రించిన కరపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాల అరాధ్య దైవం సింహాద్రి అప్పన్న పేరును ఎయిర్‌పోర్టుకు నామకరణం చేయ్యడం వల్ల మంచి పేరు ప్రఖ్యాతలు వస్తాయని అన్నారు. ఎయిర్‌పోర్టుకు సింహాద్రి అప్పన్న పేరును నామకరణం చేయ్యడం వల్ల దేశానికే మంచి పేరు ప్రఖ్యాతలు వస్తాయని అన్నారు. ఇటువంటి మంచి సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న సమైఖ్య సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాధవధార సింహాద్రి అప్పన్న సమైఖ్య సభ్యులు సనపల నారాయణస్వామి, ఎస్.రవికుమార్, ఎస్.రామన్న, ఎస్.భానుప్రకాశ్, పి.సత్యనారాయణ, ఎస్.రమేష్, సిహెచ్.కళ్యాణ్ కుమార్, జివి.రమణ తదితరులు పాల్గొన్నారు.

## వేరుశెనగపై టిక్క, ఆకుమచ్చ తెగులు

రావికమతం : మొక్కల ఆకులు పసుపుపచ్చగా మారి, రెండు మూడు రోజుల్లో ఎండిపోతున్నాయని రైతులు రావి సత్యారావు, కోన నాయుడు, మహాలక్ష్మినాయుడులు తెలిపారు. మరికొన్ని చోట్ల మొక్కలు ఆకులు ముడుచుకుపోయి చుట్టల మాదిరిగా మారుతున్నాయన్నారు. మందులు పిచికారీ చేసినా తగ్గడం లేదని వాపోతున్నారు. పూత దశలో తెగుళ్లు రావడం ఆందోళన కలిగిస్తుందని చెప్పారు. దీనిపై కొండెంపూడి కృషి విజ్ఞాన కేంద్రం ఏరువాక శాస్త్రవేత్త డాక్టర్ ప్రదీప్‌కుమార్‌ను మాట్లాడుతూ టిక్క ఆకుమచ్చ తెగులు నివారణకు ఎకరాకు మాంకోజెట్ పొడి మందు 200 గ్రాములు, ఎక్కోకొనజల్ 250 మిల్లీమీటర్ల మందును 200 లీటర్ల నీటిలో కలిపి మొక్కలు ఆకులు తడిచేలా పిచికారీ చేయాలన్నారు.

## స్టీల్ ప్లాంట్ మెల్ట్ షాప్‌లో ద్రవ ఉక్కు నేలపాలు

గాజువాక: విశాఖ స్టీల్‌ప్లాంట్ మెల్ట్‌షాప్ (ఎస్.ఎం.ఎస్)-1 విభాగంలో విలువైన ఉక్క ద్రవం నేలపాలైంది. మంగళవారం సాయంత్రం బిషిఫ్ట్‌లో జరిగిన ఈ సంఘటనలో సుమారు 150టన్నుల ద్రవ ఉక్కు నేలపాలవడంతో ఉక్కు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. దీనికి సంబందించిన ఉక్కు ఉద్యోగలు తెలపిన వివరాల ప్రకారం........సాయంత్రం ఉక్కు ఎస్.ఎం.ఎస్-1 విభాగంలో టి.పి.బే ఆర్గాన్-2లో క్రేన్ హుక్ కు వేలాడుతున్న లాడిల్ క్రింది భాగం ఒక్కసారిగా తెరుచుకోవడంతో లాడిల్‌లో ఉన్న ద్రవ ఉక్కు నేలపాలైంది. ఈ సంఘటన జరిగినప్పుడు ఆ ప్రాంతంలో ఉద్యోగులు లేక పోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని, అయితే ఉక్కు ఉత్పత్తికి 2షిఫ్టలలో అంతరాయం ఏర్పడనున్నదని తెలిపారు. విషయం తెలుసుకున్న అధికారులు స్పందించి తక్షణమే చర్యలు చేపట్టారు. స్టీల్ ప్లాంట్ ఎస్.ఎం.ఎస్-1లో తరుచుగా జరుగుతున్న సాంకేతిక సమస్యలను సరిదిద్దాలని, ఉక్కు ఉత్పత్తికి ఆటంకం కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఉక్కు కార్మిక సంఘాలు డిమాండ్ చేసాయి. తరచుగా జరుగుతున్న ఈ సమస్యలను పరిష్కరించి, ఉక్కు ఉత్పత్తికి ఎలాంటి ఆటంకం కలుగ కుండా చర్యలు చేపట్టాలని స్టీల్ ప్లాంట్ యూనియన్ ప్రతినిధులు కోరుతున్నారు.

## రైతు రథం ట్రాక్టర్లకు దరఖాస్తు చేసుకోండి

రోలుగుంట : వ్యవసాయశాఖ ద్వారా అందించే రైతు రథం ట్రాక్టర్ల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి పి.విజేత తెలిపారు. మంగళవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రెండో విడతలో ప్రభుత్వం రైతు రథం పథకం కింద దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించిందన్నారు. వ్యవసాయ పరికరాలను రాయితీపై అందిస్తున్నామని రాయితీపై ఆయిల్ ఇంజీన్లు ట్రాక్టర్లకు సంబంధించి దమ్ము, దుక్కుసెట్లు, మినీ ట్రాక్టర్లు, పవర్ టిల్లర్‌లు తదితర వాటిని అందిస్తున్నామన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

VISAKHAPATNAM URBAN DEVELOPMENT AUTHORITY

VUDA invites the following tender on "e" Procurement Platform

| Sl.No. | Tender Notice Nos. | ECV in Rs | Last Date & Time |
|---|---|---|---|
| I | 07/2017-18/EE-III/VUDA, Dt. 19-03-2018 | 18,69,888/- | 27.03.2018 by 3.00 P.M. |

For details logon to www.apeprocurement.gov.in

CHIEF Engineer
VUDA

# ఉదాసీనత...నిర్లక్ష్యం...వెరసి...ఆర్టీసి



విజయనగరం: శాఖల మధ్య సమన్వయ లోపం.. ప్రైవేటు యాజమాన్యానికి భాగా కలిసివస్తోంది. ప్రజల రవాణా రంగంలో ప్రైవేటు హవా రోజురోజుకూ పెరుగుతోంది. ఆర్టీసీ ఉదాసీనత, రవాణాశాఖ నిర్లక్ష్యం వెరసి ప్రైవేటు ఆపరేటర్లకు కాసులు కురిపిస్తోంది. ఆర్టీసీ అధికారులు ప్రకటనలకే పరిమితమైతే, రవాణాశాఖాధికారులు జాతీయ రహదారితో సరిపెడుతున్నారు. అధికారుల పుణ్యమా అని ప్రైవేటు ఆపరేటర్లు నిబంధనలకు బహిరంగంగానే తూట్లు పొడుస్తున్నారు. బస్సుల రవాణా ప్రైవేటువారి ఇష్టారాజ్యంగా మారింది.

**చోద్యంచూస్తున్న ఆర్టీసీ :**

నిబంధనల ప్రకారం ఆర్టీసీ కాంప్లెక్స్ పరిసరాల్లో ప్రైవేటు వాహనాలు నిలుపరాదు. ఆర్టీసీ కాంప్లెక్స్‌కు వెళ్లే ప్రయాణీకులను తమవైపు తిప్పుకోరాదు. కానీ జిల్లా కేంద్రమైన విజయనగరంలో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. విజయనగరం ఆర్టీసీ కాంప్లెక్స్ పరిసరాలలోనే ప్రైవేటు ఆపరేటర్లు తమ కార్యాలయాలను కొనసాగిస్తున్నారు. సాయంత్రం నాలుగు గంటలయ్యిందంటే ప్రైవేటు వాహనాలు ఇక్కడే బారులు తీరతాయి. రాత్రి పది గంటల వరకు ఈ తంతు జరుగుతుంది. సాయంత్రం 5 గంటల నుంచి ప్రైవేటు వాహనాలు రోడ్డుప్రక్కనే వరుసగా నిలిచివుంటాయి. దూరప్రయాణం చేయాలంటే ఆర్టీసీ బస్సుల జోలికి ఎవరూ వెళ్లరు. విజయవాడ నుంచి సుదూర ప్రాంతాలకు వెళ్లాలంటే ప్రైవేటు బస్సులే సౌకర్యం. దీనికి కారణం లేకపోలేదు. ఆర్టీసీ అధికారులు సుదూర ప్రాంతాలకు బస్సులు నడపడం లేదు. ఒకవేళ నడిపినా ఒకటి, రెండు మాత్రమే. అదికూడా వారికి అనుకూలమైన సమయంలోనే ఆ బస్సులు ఉంటాయి. ప్రైవేటువారిని చూసి నేర్చుకోవల్సింది చాలా ఉన్నా ఆర్టీసీ అధికారులు నిమ్మకు నీరెత్తనట్టు వ్యవహరిస్తున్నారు. సుదూర ప్రాంతాలకు బస్సులు వేస్తే ప్రైవేటు ఆగడాలను నియంత్రించవచ్చునని ఎవరైనా సలహా ఇస్తే ఆదాయం రాదని కొట్టిపారేస్తారు. అదే ప్రైవేటు బస్సులు రోజుకి 50కి పైగానే సుదూర ప్రాంతాలకు వెళుతుంటాయి. బహుశా తాము బస్సులు వేస్తే ప్రైవేటువారికి వ్యాపారం జరగదేమోనన్న ఆలోచనతో ఆర్టీసీ అధికారులు బస్సులు వేయడం లేదేమోనన్న అనుమానం కలగకమానదు. ఎందుకంటే సాయంత్రం 5 గంటల నుంచి ఎల్ఐసి కార్యాలయం మొదలుకొని మయూరి జంక్షన్ వరకు అనేక ప్రైవేటు వాహనాలు ప్రతి నిమిషానికి ఒకటి చొప్పున బయలుదేరి వెళుతుంటాయి. ఈబస్సులలో ప్రయాణించేందుకు వందల సంఖ్యలో ప్రయాణీకులు పడిగాపులు కాస్తుంటారు మరి ఇవన్నీ తమ కంటిముందే జరుగుతున్నా అధికారుల దృష్టికి ఎందుకు వెళ్లడం లేదో బోధపడడం లేదు. పైగా ఎదేచ్ఛగా ప్రైవేటు వాహనాలు ప్రయాణీకులను ఎక్కించుకుని వెళుతుంటే ఆర్టీసీ అధికారులు చోద్యం చూడడం మినహా మరేమీ చేయరు. ఇంకో విశేషం ఏమిటంటే ఎల్ఐసి కార్యాలయం ప్రక్కనే ప్రైవేటు వాహనాలు అనేకం పార్కింగ్ చేసి ప్రయాణానికి సిద్ధంగా ఉంటాయి. వీటి జోలికి ఎవరూ వెళ్లరు. విచిత్రం ఏమిటంటే ప్రయాణీకులు కూడా సుదూర ప్రాంతం అనగానే ఆర్టీసీకో దండం అంటారు. ఎందుకంటే ఆర్టీసీ బస్సులు సౌకర్యవంతంగా, సుఖమైన ప్రయాణానికి అనుకూలంగా ఉండవు. పైగా ఆర్టీసీ బస్సులు వెళ్లే విధానం కూడా భిన్నంగా ఉంటుంది. కానీ అధికారుల మాటలు మాత్రం కోటలు దాటతాయి.

భూమండలంలోని ప్రజలందరికీ తామే రవాణా సౌకర్యం కల్పిస్తున్నంతగా ఆర్టీసీ అధికారులు ప్రకటనలు గుప్పిస్తుంటారు. ఒకచిన్న కార్యక్రమానికి మీడియాని పిలిచి బీభత్సమైన హంగామా చేస్తారు. కానీ ప్రయాణీకులకు అనుకూలమైన విధంగా బస్సులను వేయడం కానీ, నిర్వహించడం కాని చేపట్టరు. ఈవిషయంలో ప్రైవేటు అపరేటర్లు ముందడుగులో ఉన్నారని చెప్పక తప్పదు. అదేవిధంగా ఆర్టీసీ కార్మిక సంఘాలు తమ హక్కుల కోసం ప్రతిరోజు ధర్నాలు చేస్తారు కానీ, ఏ ఒక్క కార్మిక సంఘం నాయకుడు కూడా తమ అధికారులను మేల్కొలిపే ప్రయత్నం చేయరు. ప్రైవేటు ఆపరేటర్ల ఆగడాలను అరికట్టేందుకు చొరవ చూపరు.

**రవాణాశాఖ ఉన్నట్టా.. లేనట్టా..?**

ఇంత జరుగుతున్నా రవాణాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లే వ్యవహరిస్తున్నారు. సుదూర ప్రాంతాలకు ప్రయాణీకులను తీసుకెళ్లేందుకు ఓల్వోబస్సులు తిరుగుతున్నప్పటికీ వాటికి సంబంధించిన అధికారక తనిఖీలు ఎక్కడా కనిపించవు. రాష్ట్రంలో ఎక్కడో ఏ ఓల్వోబస్సో ప్రమాదానికి గురై ఓ పదిమంది చనిపోతే తప్ప రవాణాశాఖాధికారులు ఓ రెండురోజులు బీభత్సమైన హడావిడి చేసి చక్కాపోతారు. ప్రయాణీకుల రవాణాతో పాటు సరుకుల రవాణా కూడా ప్రైవేటు ఆపరేటర్లే నిర్వహిస్తున్నారు. సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రైవేటు బస్సుల్లోనే సరుకు రవాణా అవుతోంది. ఈ బస్సులు కూడా ఆర్టీసీ కాంప్లెక్స్‌ముందే నిలబడి సరుకు ఎక్కించుకుంటారు. అలాగే స రుకు కూడా దిగుమతి చేస్తారు. అయినప్పటికీ అటు ఆర్టీసీ అధికారులు కానీ, ఇటు రవాణాశాఖాధికారులు కానీ ఏమీ మాట్లాడరు. మరో విశేషం ఏమిటంటే ఆర్టీసీ కాంప్లెక్స్‌కు సమీపంలోనే పిఎస్ఆర్ మార్కెట్‌లో ప్రైవేటు వ్యవస్థలు ఇబ్బడి ముబ్బడిగా సరుకు రవాణా సంస్థలను నెలకొల్పాయి. ఏకంగా ఓల్వో బస్సులే ఈ సరుకులను ప్రతిరోజుసుదూర ప్రాంతాలకు మోసుకెళ్తుతుంటాయి. ఇటీవల కాలంలో ఆర్టీసీ స్వయంగా పార్సిల్ సేవలను ప్రారంభించింది. ప్రైవేటుకు అలవాటుపడిన వారెవరూ ఆర్టీసీ వైపు అవకాశం లేదు. పైగా ఆర్టీసీ తీరే వేరు. ప్రైవేటు ఆపరేటర్లతో ఆర్టీసీ ఆదాయానికి అటు ప్రయాణీకుల పరంగా, ఇటు సరుకుల పరంగా గండిపడుతూనే ఉంది. మరో విశేషం ఏమిటంటే ప్రతిరోజు సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ప్రైవేటు ఓల్వో బస్సులు ఎల్ఐసి కార్యాలయం నుంచి మయూరి జంక్షన్ వరకు ఎక్కడబడితే అక్కడ ఆపి తమపని తాము చేసుకుంటూ ఉంటాయి. అయినప్పటికీ కూడా ట్రాఫిక్ పోలీసులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తారు. ఇంతోటిదానికి ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గర ఒక సబ్‌కంట్రోల్ కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేశారు. అయినా సరే ప్రైవేటు ఆపరేటర్లు యధేచ్ఛగా తమ పని తాము చేసుకుపోతుంటారు. ఏదిఏమైనా ఆర్టీసీ అధికారుల ఉదాసీనత, రవాణాఖాధికారుల నిర్లక్ష్యం ప్రైవేటు ఆపరేటర్ల వ్యాపారం మూడు పువ్వులు.. ఆరు కాయలుగా సాగుతోందని చెప్పవచ్చు. ఆర్టీసీ, రవాణాశాఖ, ట్రాపిక్ పోలీసులు ప్రకటనలు మాని చేతల్లో చేసిచూపిస్తే ప్రజలకు ఎంతో మేలుజరుగుతుంది.

# విజయభాను సంపాదకీయం

## అజాతశత్రువు! పుతిన్..

రష్యా అధ్యక్షుడిగా పుతిన్ మరో పర్యాయం ఘన విజయం సాధిస్తారనేది ప్రపంచమంతా ఊహించిందే. ప్రపంచంలో రష్యాను ఒక ప్రధాన శక్తిగా నిలుపు తున్నందుకు రష్యాలో ఆయనకు తిరుగులేని మద్దతు లభిస్తున్నది. 76.6 శాతం ఓట్లు పొందిన పుతిన్‌కు దరిదాపులలో ప్రత్యర్థులు అంటూ లేరు. పుతిన్ తరువాత రెండవ స్థానంలో నిలిచిన పావెల్ గ్రడినిన్‌కు 11.8 శాతం ఓట్లు లభించాయి. మూడు, నాలుగవ స్థానాల్లోని అభ్యర్థులకు లభించిన ఓట్లు నామమాత్రమే. పుతిన్ అధ్యక్ష పదవికి పోటీ చేయడం ఇది నాలుగవ సారి. దేశాధ్యక్ష పదవికి రెండు పర్యాయాలకు మించి పోటీ చేయకూడదనే నిబంధన ఉండటంతో ఆయన 1999 నుంచి అధ్య క్ష, ప్రధాని పదవులకు పోటీ చేస్తూ దేశంలో తిరుగులేని అధికారాన్ని చలాయిస్తున్నారు. రష్యన్లు సోవియెట్ పాలనలో స్టాలిన్ తరువాత ఇంత సుదీర్ఘ కాలం ఏలిన నేతను చూడటం ఇదే మొదటిసారి. ప్రధాన ప్రత్యర్థిని ఎన్నికలలో పోటీ చేయకుండా నిషేధించారనే విమర్శ ఒకటి పుతిన్‌పై ఉన్నది. అయితే ఆ ప్రధాన ప్రత్యర్థి రంగంలో ఉన్నప్పటికీ, పుతిన్ గెలిచేవారనేది ఆయనంటే గిట్టని యూరోపియన్ రాజకీయ విశ్లేషకులు కూడా అంగీకరిస్తారు. తమ వ్యతిరేక దేశాల నాయకులలో అవలక్షణాలను ఆపాదించి, బదనాం చేయడం యూరోపియన్ పత్రికలకు అలవాటే. రష్యా ఎన్నికలలో అక్రమాలు జరిగాయని ప్రచారం కూడా జోరుగా సాగుతున్నది. పుతిన్‌ను నాటో దేశాల నాయకులెవరూ వెంటనే అభినందించడం లేదు. ఎవరు ఏమన్నా రష్యాలో పుతిన్‌కున్న ప్రతిష్ఠ కాదనలేనిది. ఆయన ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికల ద్వారా గెలిచారనేది వాస్తవం. సోవియెట్ యూనియన్ కుప్పకూలిన తరువా త, అక్కడ అమెరికా అనుకూల శక్తులదే పెత్తనం నడిచేది. రష్యా నుంచి విడిపోయిన సోవియట్ రిపబ్లిక్‌లలో అమెరికా సైన్యాలు తిష్టవేశాయి. ఒకప్పు డు అగ్రరాజ్యమైన తమకు ఈ గతి పట్టింది కదా అని రష్యా ప్రజలు కుమిలిపోతున్న దశలో పుతిన్ అధికారానికి వచ్చారు. కమ్యూనిస్టు పార్టీ శిథిలాల లో నుంచి ఎదిగిన జాతీయవాద దృక్పథం కలిగిన మాజీ గూఢచారులు, నాయకులు, ఇతర రంగాల వారు ఏకమైన నేపథ్యంలో వారి ప్రతినిధిగా పుతిన్ అధికారాన్ని చేపట్టగలిగారు. అధికారానికి వచ్చిన తరువాత ఆయన ఆర్థిక సంక్షోభంలో ఉన్న రష్యా ను గట్టెక్కించారు. మరోవైపు అగ్రరాజ్యమైన అమెరికాను తన పొరుగుదేశాలలో స్థానం లేకుండా చేశా రు. క్రమంగా రష్యాను మళ్ళా ప్రాబల్య రాజ్యంగా తీర్చిదిద్దారు. కృత్రిమ ఉద్యమాలు నడిపించడం, ప్రభుత్వాలను కూలదోయడం నాటో దేశాలకు అలవాటే. కానీ అంతే దృఢంగా, దురుసుగా పుతిన్ వ్యవహరించడం యూరప్ దేశాలు జీర్ణించుకోలేక పోతున్నాయి. సిరియా ప్రభుత్వాన్ని కూలదోయాలని అమెరికా తన సేనలను పంపినప్పుడు, రష్యా రంగంలోకి దిగి అడ్డుకున్నది. రష్యా అధ్యక్ష ఎన్నికలకు ముందు పరిణామాలు గమనార్హమైనవి. గూఢచారిపై దాడి కేసులో రష్యాను పశ్చిమ యూరప్ దేశాలు రష్యాను దాదాపుగా బహిష్కరించాయి. మరోవైపు అమెరికా ఎన్నికలలో తలదూర్చార నే ఆరోపణలతో రష్యా ప్రముఖులపై ఆంక్షలు వచ్చి పడ్డాయి. ఇవన్నీ పుతిన్‌ను బలహీనపరుచలేదు సరికదా, రష్యా ప్రజలలో ఆయన స్థానాన్ని మరింత సుస్థిర పరిచాయి. ఏ నాయకుడైనా దేశాన్ని బలంగా తీర్చిదిద్దితే, ప్రజల జీవన స్థితిగతులను మారిస్తే, ఎన్నిక కాకపోవడమంటూ ఉండదనడానికి పుతిన్ ప్రాభవం ఉదాహరణ. పుతిన్ ఇంకా ఆరేండ్లు, అంటే 2024 వరకు రష్యా అధ్యక్షుడిగా ఉంటారు. రష్యా రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తానని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచుతానని ఆయన కొత్తగా ఎన్నికైన సందర్భంగా ప్రకటించారు. లిబియాతో సహా పాత సోవియెట్ అనుకూల రాజ్యాలలో పట్టు కోసం కూడా ఆయన ప్రయత్నిస్తారు. మధ్య ఆసియాలో రష్యా ప్రాబల్యం చెక్కుచెదిరే విధంగా లేదు. రష్యా, అమెరికాలో మాదిరిగానే యూరప్‌లో జాతీయవాదశక్తులు బలపడుతున్నాయి. ఈ నేపథ్యంలో యూరోపియన్ జాతీయవాద పోకడలకు ప్రతిగా రష్యా, చైనా దేశాలలో బలమైన నాయకులు ఆవిర్భవించారు. పుతిన్‌కు తోడు, రష్యాలో జిన్‌పింగ్ మరింత బలపడ్డారు. ట్రంప్ ఇప్పుడున్న అంతర్జాతీయ వ్యవస్థల పట్ల ఏ మాత్రం గౌరవం చూపడం లేదు. అమెరికా బలహీనపడే కొద్దీ ట్రంప్ విధానాలు బలపడుతయి. చైనా ఆర్థిక- సైనిక శక్తిగా బలపడుతున్నది. దక్షిణ చైనా సముద్ర ప్రాంతం మొదలుకొని, దక్షిణాసియా, ఆఫ్రికా వరకు తన ప్రాబల్యాన్ని పెంచుకుంటున్నది. బలమైన నాయకులు పుట్టుక రావడం వల్ల ఆయా దేశాలు బలపడటం బాగానే ఉంటుంది. కానీ ఆంతరంగికంగా ప్రజాస్వామ్య వ్యవస్థలు బలోపేతం కావడం లేదు. ప్రపంచీకరణ విధానాలు కొద్దీ ఆర్థిక అంతరాలు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో బలహీన దేశా లు తమ ప్రయోజనాలు కాపాడుకోవడం కష్టమవుతుంది. అంతర్జాతీయ వ్యవస్థలు కూడా బలహీనపడుతుంటాయి.

## భారత్‌లో నా ప్రాణాలకు ముప్పు ఉంది: ఛోక్సీ



న్యూఢిల్లీ: భారత్‌లో తన భద్రతకు ముప్పు ఉందని రూ.12,000 కోట్ల రూపాయల పీఎన్‌బీ స్కాంలో చిక్కుకుని విదేశాలకు పరారైన వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ మామయ్య మెహుల్ చోక్సీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈమేరకు సీబీఐకి మెహుల్ చోక్సీ లేఖ రాశారు. దర్యాప్తునకు హాజరుకావాలంటూ సీబీఐ ఇచ్చిన నోటీసుకు చోక్సీ స్పందిస్తూ, అసంబద్ధతమైన ఆరోపణలతో ఇండియాలో తన వ్యాపారాలను అనవసరంగా మూయిం చేశారని అన్నారు. అందువల్ల తనకు అనుకోని సమస్యలు ఎదురయ్యాయని అన్నారు. దీంతో విదేశాల్లో తన వ్యాపార కార్యక్రమాలు చూసుకోవడంలోనే తలమునకలై ఉన్నానని చెప్పారు. ఆరోగ్య సమస్యలు కూడా తోడవడంతో ఇండియాకు రాలేకపోతున్నానని తెలియజేశారు.

వివిధ ఏజెన్సీలు తనపై ఏకకాలంలో చర్యలకు దిగడం సమంజసం కాదని, తగిన సమాచారం కూడా లేనందున తాను విచారణలో పాల్గొనలేకపోతున్నానని అన్నారు. తనపైన ఊహాజనితమైన ఆరోపణలు చేసిన తీరు కూడా తనను నిస్సహాయుడిని చేసినట్టు చెప్పారు. విదేశాల్లో ఉన్నప్పటికీ సీబీఐ నోటీసులకు స్పందిస్తూనే ఉన్నానని, అయితే తాను లేవనెత్తిన విషయాల మాత్రం ఇంతవరకూ పరిష్కారం చూపించలేదని ఆరోపించారు. దీంతో ఇండియాలో తన భద్రతకు ముప్పు ఉందనే భయం మరింత తీవ్ర స్థాయికి చేరుకుందన్నారు. మీడియా సైతం సొంతంగానే విచారణ జరిపేస్తూ, ప్రతి అంశాన్ని ఇంతది అంత చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రీజనల్ పాస్‌పోర్ట్ ఆఫీసు కూడా తనతో సంప్రదించలేదని, తన పాస్‌పోర్ట్ ఇప్పటికీ రద్దయి ఉందని అన్నారు. సీబీఐ పట్ల తనకు ఎంతో గౌరవం ఉందని, అయినప్పటికీ పైన చెప్పిన అనేక కారణాల వల్ల తాను విచారణకు హాజరు కాలేకపోతున్నానని చోక్సీ సీబీఐకి పంపించిన సమాచారంలో వివరణ ఇచ్చారు.

## రామ్ రాజ్య రథ్ యాత్ర'ను ఆపేయండి: స్టాలిన్



చెన్నై : రామ్ రాజ్య రథ్ యాత్ర తమిళనాడులో ప్రవేశించకుండా వెంటనే ఆపేయాలని డీఎంకే వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంకే స్టాలిన్ తమిళనాడు ప్రభుత్వాన్ని మంగళవారంనాడు కోరారు. రథయాత్ర వల్ల రాష్ట్రంలోని శాంతిభద్రలతకు, మతసామరస్యానికి భంగం వాటిల్లే అవకాశం ఉందని స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేశారు.

విశ్వహిందూ పరిషత్ నిర్వహిస్తున్నరథయాత్రకు వ్యతిరేకంగా నిరసన చేపడతామంటూ కొందరు ప్రకటించడంతో తిరునల్వేలిలో మంగళవారం నుంచి 144 సెక్షన్ అమల్లోకి తెచ్చారు. ఈనెల 23 వరకూ ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయి. ఫిబ్రవరి 13న రామరాజ్య రథ యాత్రను శ్రీరామదాస మిషన్ యూనివర్శల్ సొసైటీ అయోధ్యలో జెండా ఊపి ప్రారంభించింది. ఈ రథయాత్ర ఇవాళ కేరళలోని పునలూరు నుంచి తిరునల్వేలిలోకి అడుగుపెట్టనుంది. కాగా, కేంద్ర ప్రభుత్వం పట్ల సానుకూలంగా వ్యవహరిస్తున్నందునే అన్నాడీఎంకే ఈ రథయాత్రకు అడ్డుచెప్పడం లేదని డీఎంకే అనుమానిస్తోంది. తక్షణం ఈ రథయాత్రను తమిళనాడులోకి అడుగుపెట్టకుండా ఆపేయాలని డిమాండ్ చేస్తోంది. లేనిపక్షంలో శాంతి భద్రతలకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందంటోంది.

## ఇది దిగ్భ్రాంతికర విషయం: మమతాబెనర్జీ



కోల్‌కతా: ఇరాక్‌లో 39 మంది భారతీయుల మృతిపై పశ్చిమ్‌బంగా ముఖ్యమంత్రి మమతాబెనర్జీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మోసుల్ నుంచి ఈ వార్త తెలియగానే దిగ్భ్రాంతికి గురయ్యాను. ఇది చాలా విచారకరం. ఆ 39 మంది కుటుంబాలను ఓదార్చేందుకు మాటలు రావట్లేదు. వారికి ఆ దేవుడు అండగా ఉండాలి అని మమత ట్వీట్ చేశారు. భారతీయుల మృతిపై కాంగ్రెస్ పార్టీ కూడా సంతాపం తెలిపింది. ఇది చాలా బాధకరమైన సమయం. ఇలాంటి సమయంలో మృతుల కుటుంబాలకు మేం అండగా ఉంటాం. మా డిమాండ్ ఒక్కటే. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేయాలి. ఉద్యోగాలు కూడా కల్పించాలి అని కాంగ్రెస్ సీనియర్ నేత గులాం నబీ ఆజాద్ అన్నారు.

2014లో ఇరాక్‌లోని మోసుల్ నగరంలో అపహరణకు గురైన 39 మంది భారతీయులు చనిపోయినట్లు కేంద్ర విదేశాంగ మంత్రి సుష్మాస్వరాజ్ నేడు రాజ్యసభలో వెల్లడించారు. మృతుల డీఎన్ఏ వారి కుటుంబసభ్యుల డీఎన్ఏతో సరిపోయిందని తెలిపారు. మోసుల్ నుంచి తిరిగివస్తుండగా ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదులు వీరిని కిడ్నాప్ చేసి చంపేశారు. మృతుల్లో పశ్చిమ్‌బంగా, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్, బిహార్ రాష్ట్రాలకు చెందినవారున్నారు.

## శ్రీలంక జెండాతో రోహిత్ శర్మ

కొలంబో: భారత క్రికెటర్ రోహిత్‌శర్మ మరోసారి అభిమానుల మనసులను గెలుచుకున్నాడు. ఐతే, ఇప్పుడు గెలుచుకుంది భారత్ అభిమానుల మనసుతో పాటు లంకేయులది కూడా. ఈ ఏడాది లంక 70ఏళ్ల స్వాంతత్ర్య వేడుకలను జరుపుకొంటోంది. ఈ నేపథ్యంలోనే భారత్-బంగ్లాదేశ్-శ్రీలంక మధ్య ఆ దేశ బోర్డు ముక్కోణపు టీ20 టోర్నీ నిర్వహించింది. టోర్నీలో భాగంగా ఆదివారం బంగ్లాదేశ్‌తో జరిగిన ఫైనల్లో భారత్ విజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. మ్యాచ్ అనంతరం భారత ఆటగాళ్లు మైదానంలో కలియ తిరిగారు. సాధారణంగా ఈ సమయంలో విజయం సాధించిన ఏ జట్టు ఆటగాళ్లైనా తమ దేశ జాతీయ పతాకాన్ని చేతపట్టుకుని తిరుగుతుంటారు. కానీ, ఆదివారం రోహిత్ శర్మ శ్రీలంక జాతీయ పతాకాన్ని పట్టుకుని మైదానంలో తిరిగాడు. ఈ ఫొటో ఇప్పుడు నెట్టింట్లో వైరల్‌గా మారింది. అంతేకాదు ఇటు భారత్, అటు లంక అభిమానుల మనసులను రోహిత్ గెలుచుకున్నాడు. బ్యూటీ ఆఫ్ క్రికెట్, లంక జెండాతో రోహిత్ శర్మ అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.

చివరి బంతి వరకూ ఉత్కంఠగా సాగిన ఫైనల్ పోరులో భారత్ 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

## కవి సమయం

### 'ప్రేమ'

సృష్టిలో తీయనిది ప్రేమోనోయ్
అనంతమైనది, అద్భుతమైనది ప్రేమ
ప్రపంచం అంతా ప్రేమమయం
సముద్రం నుండి అలలు
చంద్రుని నుండి వెన్నెల
సూర్యుని నుండి కిరణాలు
దైవం నుండి ప్రేమ దివ్యలీల
కర్మశ హృదయాన్ని మార్చే శక్తి
ప్రేమే సృష్టికి మూలం, జీవనాధారం
ప్రేమే ధర్మం, ప్రేమే భాష్యం
ప్రేమే కావ్యం, ప్రేమే సర్వశ్వం
ఎన్నటికీ మారనిది, త్యాగం కలిగి
ప్రతి ఫలాన్ని ఆశించనిది
నిత్యము, సత్యము, శాశ్వతము

...కవితా రచన
సి.ప్రతాప్
సెల్ నెం: 9063622665

## పంచాంగం

మాసం : చైత్ర; తిథి: చవితి సా.3.48; భరణి రా.7.26; ఉ.శే.వ. 6.58వ — బుధవారం 21-03-2018

a **మేషం** : దూర ప్రయాణాలు చేస్తారు. శరీర వత్తిడి, అలసటి ఎక్కువగా ఉంటుంది. స్త్రీలు షాపింగ్ వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల మెళుకువ అవ సరం. పత్రికా సంస్థలలోని వారికి పనిభారం, విశ్రాంతి లోపం వంటి చికాకులు అధికం. నిర్మాణ పనులలో జాప్యం, అధిక వ్యయం వల్ల ఆందోళనకు గురవుతారు. రావలసిన ధనం వాయిదాపడుట వల్ల ఆందోళనకు గురవుతారు.

b **వృషభం** : సమయానికి నిద్రా, భోజనం ఉండదు. దీర్ఘరోగులు మాత్రం జాగ్రత్త అవసరం. నిరుద్యోగులకు ఉపశమనం కలుగుతుంది. ఏదన్న అమ్మకానికి చేయు ప్రయత్నాలలో సఫలీకృతులు కాగలరు.

c **మిథునం** : తఉద్యోగులకు పై అధికారుల వత్తిడి కలుగుతుంది. దూరపు బంధువులతో ఇష్టాగోష్టి చేస్తాడు. విందు, వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు.

d **కర్కాటకం** : నూతన వ్యాపారాలు చేయువారి వ్యవహారాలు అనుకూలించును. అవసరాలకు అనుకున్న సమయానికి ధనం చేతికి అందు తుంది. పాత సన్నిహితులను కలుసుకుంటారు. రాజకీయ నాయకులకు అనుకూలం. ఆరోగ్యం బాగుంటుంది.

e **సింహం** : ఆర్థిక విషయాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఋణాలు మంజూరు అగును. బింధువుల కొరకు విలువైన వస్తువులను కొంటారు. సన్నిహితులతో కలిసి విందు, వినోద కార్యకలాపాలు సాగిస్తారు. గృహమునకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. ప్రైవేటు సంస్థలలోని వారికి పనిభారం అధికమవుతుంది.

f **కన్య** : హోటల్, కేటరింగ్ రంగాల్లోవారు పని వారితో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఆలయ సందర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. కోర్టు వాదోపవాదాల్లో ప్లీడర్లు విజయం సాధిస్తారు. మీ శ్రీమతి సహాయం లేనిదే మీ సమస్యలు పరిష్కారం కావని గ్రహించండి. ఇతరుల మెప్పుకోసం శ్రమాధిక్యత, ఒత్తిడి ఎదుర్కొనవలసివస్తుంది.

g **తుల** : ప్రయాణాల లోనూ, బ్యాంక్ వ్యవహారాలలోను ఇబ్బందులను ఎదుర్కొంటారు. పత్రికా, ప్రైవేటు రంగాల వారికి ఆర్థిక ప్రగతితో కూడిన అవకాశాలు లభిస్తాయి. రావాణా రంగాలలోని వారికి చికాకులుతప్పవు. బంధువుల రాకతో గృహంలో సందడి కాన వస్తుంది. పెట్టుబడుల విషయంలో పునరాలోచన చాలా అవసరం.

h **వృశ్చికం** : కాంట్రాక్టర్లకు బిల్లులు మంజూరవుతాయి. మీరు అనుకున్న సాహసోపేతమైన నిర్ణయాలు మంచి ఫలితాలనిస్తాయి. వ్యాపారాల్లో నిలదొక్కు కోవటానికి మరింతగా శ్రమించవలసి ఉంటుంది. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. ప్లీడర్లకు, ప్లీడరు గుమస్తాలకు, వైద్యులకు అను కూలత

.i **ధనుస్సు** : స్థిరాస్థులు విక్రయించాలనే ఆలోచన విరమించు కోవడం మంచిది. విద్యార్థులకు మిత్రబృందాల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది మెళకువ వహించండి. బ్యాంకు వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల మీ కృషికి తగిన ప్రతిఫలం ఉంటుంది. స్త్రీలతో అతిగా సంభాషిం చటం వల్ల అపార్ధాలకు గురికావలసి వస్తుంది.

j **మకరం** :వృత్తిపరమైన సమా వేశాలకు అనుకూలం. లక్ష్యసాధనకు మీరే చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. న్యాయ, బోధన కళారంగాల వారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. దీక్షా పట్టుదలతో అనుకున్న లక్ష్యం సాధిస్తారు. వ్యాపారాల్లో భాగస్వామి సహాయ సమకారం లభిస్తుంది.

k **కుంభం** : రాజకీయ, సినీరంగ కళాకారులకు శుభప్రదం. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. దూర ప్రయాణాలకు సంబంధించి ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలంగా వాయిదాపడిన పనులు పూర్తిఅగును. పై అధికారుల మన్నలు పొందుతారు.

**మీనం** : శారీరక శ్రమ, అకాల భోజనం వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. ప్రియ మైన వ్యక్తులను కలుసుకుంటారు. ఉద్యోగ స్తులకు పెండింగ్ పనులపై దృష్టి సారి స్తారు. ఆలయాలను సందర్శిస్తారు. స్టాక్ మార్కెట్ రంగాల వారి అంచనా నిరుత్సాహపరుస్తాయి. ఏ విషయంలోను హామీ ఇవ్వకుండా లౌక్యంగా దాటవేయండి..

# చందన రూపుడు... సింహాచలేశుడు


సంకీర్తన



దేశంలోని అన్ని నారసింహ క్షేత్రాల్లో విశాఖపట్నం జిల్లాలోని సింహాచలం క్షేత్రం అతి ప్రాచీనమైనది. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రసిద్ధ విశాఖపట్నం నగరానికి 11 కి.మీల దూరంలో తూర్పు కనుమల్లోని సింహగిరిపై సముద్రమట్టానికి 800 అడుగుల (244మీ)ఎత్తున ప్రశాంత వాతావరణంలో శ్రీవరాహ లక్ష్మీ న ృసింహ స్వామి ఆలయం ఉంది. ఇక్కడ స్వామి స్వయంభువుగా వెలిశారు. సింహాచలం ప్రముఖ హిందూ పుణ్యక్షేత్రంగా ఉంది. విశాఖ పరిసర ప్రాంతాలతో పాటు ఉత్తరాంధ్ర, ఒడిశా ప్రాంత భక్తులంతా సింహాద్రి అప్పన్నగా పిలుచుకునే వరాహ లక్ష్మీ నరసింహస్వామి ఇక్కడ కొలువ్కె ఉన్నాడు. నిత్యం చందనంతో కప్పబడి కనిపించే ఈ స్వామి నిజరూప దర్శన సమయాన్ని చందన యాత్ర లేదా చందనోత్సవం అని అంటారు. ఇది ప్రతి సంవత్సరం వ్కెశాఖ శుద్ధ తదియ (మే నెలలో) వస్తుంది.

**ఆలయ చరిత్ర-స్థల పురాణం**

స్వయంభూవైన సింహాచల శ్రీవరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారికి ఇక్కడ 11వ శతాబ్దంలో ఆలయాన్ని నిర్మించినట్లు స్థలపురాణం బట్టి తెలుస్తోంది. కళింగ శైలిలో నిర్మించిన ఈ ఆలయం అదుతేమైన శిల్ప కళ, అందమైన గోపురాలతో భక్తులకు కనువిందు చేస్తుంది. ఆలయంలో పలు చారిత్రక సందరాల్లో వేసిన శిలా శాసనాలు చారిత్రక పరిశోధకులను ఆకర్షిస్తాయి. సత్యకాలంలో వేదాలు అపహరించిన హిరణ్యాక్షుడిని సంహరించిన వరాహ అవతారం, ఆ తర్వాత యుగంలో హరి ద్వేషంతో.. భక్తులను హింసించిన హిరణ్యకశిపుని వధించిన న ృసింహావతారాల కలయికగా.. స్వామి ఇక్కడ వరాహ న ృసింహ స్వామిగా స్వయం వ్యక్తమయ్యారు. పాంచరాత్ర ఆగమ శాస్త్రం ప్రకారం ఇక్కడ రోజూ నాలుగు వేదాలు, నాలాయిర దివ్య ప్రబంధాలు, పురాణాలు స్వామి వారి సన్నిధిలో పారాయణ చేస్తారు. ఇది దక్షిణ భారతదేశంలోని ముఖ్యమైన వ్కెష?వ పుణ్యక్షేత్రాల్లో ఒకటి. తిరుపతి తర్వాత అత్యధిక ఆదాయం (రూ.52 కోట్లు)కలిగిన దేవాలయమిదే. ఏడాది మొత్తంలో 12 గంటలు మాత్రమే దేవుడి నిజరూప దర్శనం భక్తులకు లభిస్తుంది. శ్రీవరాహ లక్ష్మీ న ృసింహస్వామి వారు ఏడాదిలో 364 రోజులు సుగంధ భరిత చందనంతో కప్పబడి ఉంటారు. భక్తులకు నిత్యం దర్శనం ఇచ్చేది.. ఈ చందన అవతారంలో వుండే స్వామి వారే. ఏటా ఒక్క వ్కెశాఖ శుద్ధ తదియ నాడు మాత్రమే.. అర్ధరాత్రి నుంచి మరుసటి రోజు మధ్యాహ్నం వరకూ ఆ నిజరూప దర్శనం ఉంటుంది. స్వామి వారి నుంచి తొలగించిన గంధాన్ని చందన ప్రసాదంగా భక్తులకు అందజేస్తారు. అలాగే గిరి ప్రదక్షిణ కూడా ఇక్కడ ప్రత్యేకంగా జరిగే ఉత్సవం. మిగతా సమయాల్లోనూ ఎంతో రద్దీగా ఉండే సింహాచలం ఆలయం ఈ రెండు సందరాల్లో ఆంధ్ర, తెలంగాణ, ఒడిశా,



పశ్చిమ బంగా, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాల నుంచి తరలివచ్చే లక్షల మంది భక్తులతో మరింత రద్దీగా మారుతుంది. ఈ సందర్భంగా ప్రత్యేక ఆర్జిత సేవలు ఉంటాయి. ఆలయంలో కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకొని కోరికలు కోరుకుంటే అవి తీరుతాయనేది భక్తుల విశ్వాసం.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

# ఒలింపియాడ్లలో శ్రీ చైతన్య హవా



పతకాలు సాధించిన శ్రీచైతన్య విద్యార్థులు

నర్సీపట్నం : పట్టుదల ఆయుధం అయితే విజయం మన సొంతం అంటు న్నారు శ్రీ చైతన్య చిన్నారులు. స్థానిక శ్రీచైతన్య ఆంగ్ల మాధ్యమ పాఠశాల విద్యార్థులు ఐఎన్‌టిఎస్ఒ(ఇంటర్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్), ఎస్ఒఎఫ్) సైన్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్) ఒలింపియాడ్లలో మన సత్తా చూపి విజయకేతనాన్ని ఎగురవేశారు. కిందటి నెల జరిగిన రెండవ స్థాయి పరీక్షలో ఉత్తమ ప్రతిభ చూపి 84 స్వర్ణ 18 రజిత 20 కాంస్య పతకాలు సాధించారు. 7వ తరగతికి చెందిన కూనిశెట్టి రుషికేష్ జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ చూపి ల్యాప్‌టాప్‌ను కైవసంచేసుకోగా 5 మంది విద్యార్థులు సైంటిఫిక్ కాలుక్యు లేటర్లు 7 మంది గణిత పరికాల పెట్టెలు, వాచీలు గెలుపొందారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో సంస్థ ప్రిన్సిపాల్ అయిన మండ సూర్యనారాయణమూర్తి, ప్రాంతీయ సంచాలకులు శ్రీమాకిరెడ్డి రమణ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. సభలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఒలింపియాడ్ ప్రోగ్రామ్ ద్వారా తమ సంస్థ విద్యార్థులు అన్ని ప్రతిభా పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు చూపిస్తున్నారని, అందుకు ముఖ్య కారకులైన ఉపాధ్యాయులు నిరంతరం కృషిని అభినం దించారు. ప్రత్యేక బహుమతులు గెలుపొందిన విద్యార్థు లను సంస్థ ఏజిఎం సురేష్ అభినందించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా బ్రాంచ్ డీన్ సంతోష్, ఇన్‌చార్జ్ మైథిలి, సత్యప్రభ, సురేంద్ర, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పార్టీ నేతలతో చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్





విజయనగరం : రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు మంగళవారం మధ్యాహ్నం ఆ పార్టీనాయకులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో కాంగ్రెస్ పార్టీ బిడ్డను బ్రతికించి తల్లిని తల్లిని చంపుతుందని, మేము అధికారంలోకి వస్తే తల్లిని కాపడుతామని, రాజ్యసభలో ఐదేళ్లుకాదు పదేళ్ల ప్రత్యేక హెూదా కావాలని బిజెపి నేతలు అడిగారని అన్నారు. ఇప్పుడు జగన్, పవన్‌కళ్యాణ్‌లను పావులుగా వాడుకుని రాష్ట్రానికి అన్యాయం చేయాలని చూస్తున్నారని, రాష్ట్రానికి జీవనాడి లాంటి పోలవరం గురించి పవన్‌కళ్యాణ్ అబద్దాలు మాట్లాడుతూ రాష్ట్రానికి అన్యాయం జరిగేలా ప్రవర్తిస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి అన్ని విషయాలలో న్యాయమైన పోరాటమే చేస్తుందని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పార్టీ కార్యాలయం నుండి జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, రాష్ట్ర పార్టీ కార్యదర్శి ఎస్ఎన్ఎం రాజు, కరణం శివరామకృష్ణ పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రిలో పిల్లల వార్డు ప్రారంభం



నర్సీపట్నం : ఏరియా ఆసుపత్రిలో చిన్న పిల్లల వార్డును ప్రత్యేకంగా ప్రారంభించి వారి కోసం డాక్టర్‌ను నియమించినట్లు నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ సుధాశారదా తెలిపారు. డాక్టర్ మల్లిఖార్జున్ పిల్లలను చూడటంతో పాటు ప్రత్యేకంగా వారి కోసం వార్డును కేటాయించినట్లు తెలిపారు. 20 బెడ్‌లు వారి కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేశామన్నారు. దీంతో ఏరియా ఆసుపత్రిలో అధికంగా జరుగుతున్న ప్రసవాల దృష్ట్యా చిన్న పిల్లల వ్యాధి నిపుణులు, దానికి సంబంధించి ప్రత్యేక వార్డు ఉండటం ఎంతైనా అవసరమని, దీనికి డాక్టర్ మల్లిఖార్జున్ కృషి కూడా ఉందని సూపరిండెంటెంట్ సుధాశారదా ప్రశంసించారు.

# నాయీ బ్రాహ్మణ సేవా సంఘంనకు నూతన పాలకవర్గ ఎన్నిక



విశాఖపట్నం: గ్రేటర్ విశాఖ నగర నాయీ బ్రాహ్మణ సేవా సంఘంనకు నూతన పాలకవర్గ ఎన్నిక స్థానిక పంజాబ్ హోటల్ ఎన్‌హెచ్-5 నందు సంఘ కార్యాలయంలో జరిగింది. ఈ ఎన్నికల్లో విశాఖసిటీలో గల 72వార్డుల నుండి వివిధ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు పెద్ద సంఖ్యలో సంఘీయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి నరవ పైడి రాజు ఆధ్వర్యంలో విశాఖ జిల్లా అధ్యక్షులు ఆరిపాక పెంటారావు అధ్యక్షత వహించి ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధిగా రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి నరవ పైడిరాజు విచ్చేశారు.

ఈ ఎన్నికల్లో నగర అధ్యక్షునిగా సీనియర్ నాయకులు చల్లపల్లి అప్పలరాజు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా గండ్రెడ్డి సన్యాసిరావు, కోశాధికారిగా ఆతవ సుబ్బారావు ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో సంఘ సీనియర్ నాయకులు కుదిరిళ్ళ వెంకటరావు, ఉప్పాడి కృష్ణ, దేవగుప్త రమేష్, కోడూరి గణపతి, మల్లువలస అప్పారావు, వీరేశ్వరరావు, త్రినాధ్, పెద్దసంఖ్యలో సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భీమిలి ప్రభుత్వ ఆసుపత్రి లో అవగాహనా సదస్సు




భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో మంగళవారం ప్రపంచ నోటి ఆరోగ్య దినం సందర్భంగా అవగాహనా సదస్సు జరిగింది. ఈ సందర్భంగా డెంటల్ డాక్టర్ డి. సిద్దార్ధ కుమార్ మాట్లాడుతూ నోటిని పరిశ్రుబ్రంగా వుంచు కోవాలని నోటి ద్వారా కూడా ఎన్నో అనారోగ్య సమస్యలు వస్తున్నాయని వీటిలో ముఖ్యంగా కేన్సర్, ఊపురి తిత్తులు సమస్యలు షుగర్,కిడ్నీవంటి వ్యాధులు వస్తున్నాయని అన్నారు. రోజు బ్రష్ రెండు సారులు చేయాలని , ఏదైనా ఆహారం తినే ముందు నోటిని శుబ్రపరచు కొని తీసుకోవాలని అన్నారు. పొగాకు, గుడ్కా, కయిని, పాన్ పరాగ్, కూల్ డ్రిక్స్ లకు దూరంగా వుండాలని అన్నారు. ఆరోగ్యంగా వుండా లంటే పీచుపదార్థాలు ఎక్కువుగా వుండే ఆహారం ,ఫ్రూట్స్ ,షుగర్ తక్కువ వుండే పదార్ధాలని తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సి.హెచ్.కనకదుర్గ,డాక్టర్ సుదీరా , ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు

- రోడ్డు ప్రమాదాల మరణాలు కనీసం 15శాతం తగ్గించాలి
- రోడ్డు ప్రమాదాలు-నివారణపై విద్యార్థులకు అవగాహన

జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



విశాఖపట్నం: సురక్షిత రోడ్డు రవాణాకు, ప్రమాదాల నివారణకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ ఆదేశించారు. మంగళవారం రోడ్డు సేఫ్టీ కమిటీ సమావేశము జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెల జిల్లాలో రోడ్డు ప్రమాదాలు, మరణాలు కనీసం 15శాతం తగ్గేలా కృషి చేయాలన్నారు. ఆర్‌టిసిలో శిక్షణ పొందిన డ్రైవర్లు ఉంటారని, ఆర్‌టిసి బస్సు ప్రమాదాలు సాధ్యమైనంత జరగకుండా చూడాలన్నారు. జిల్లాలో రోడ్డు సేఫ్టీ పనుల నిమిత్తం 95 లక్షలతో ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపగా మంజూరు అయ్యాయని సదరు పనులను సత్వరమే చేపట్టాలని అధికారులను కలెక్టరు ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో పంచాయితీరాజ్ శాఖ ద్వారా పనులను చేపట్టడానికి ప్రభుత్వం 13 లక్షల రుణాలు మంజూరు చేసిందన్నారు. 108 సర్వీసు వాహనాలు అప్రమత్తంగా ఉంటూ ప్రమాదం జరిగిన వెంటనే ప్రమాద స్థలానికి చేరుకునేలా ఉండా లన్నారు. రోడ్డు సేఫ్టీపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. రోడ్డు సేఫ్టీ కమిటీ కన్వీనరు, డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనరు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 2/17ల 206 రోడ్డు ప్రమాదాలు జరిగి 58 మరణాలు సంభవించెచగా, 2/18లో 158 రోడ్డు ప్రమాదాలు జరిగాయని, మరణాల సంఖ్య 37కు తగ్గాయని వివరించారు. ద్విచక్రవాహనాల ప్రమాదాలు నివారణకుగాను పోలీసుశాఖ సమన్వయంతో 15రోజుల నుండి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఎస్‌పి.రాహుల్‌దేవ్‌శర్మ, జివియంసి, రోడ్ల, భవనాలు, పంచాయితీరాజ్, పోలీసు, నేషనల్ హైవే తదితర శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# మహిళ పట్ల అసభ్యకరంగ వ్యవహరించిన వ్యక్తిపై

## అట్రాసిటీ కేసు నమోదు ...




కంచరపాలెం : ఓ మహిళ పట్ల అసభ్యకరంగ వ్యవహరించి న వ్యక్తిపై ఎస్ .సి. ఎస్ .టి అట్రాసిటీ కేసు నమోదు నమోదు చేసినట్లు ఎస్‌సి. ఎస్.టి. సెల్ ఎసి.పి ప్రవీణ్ కుమార్ తెలిపారు . కేసుకు సంబంధించి వివరాలను వెల్లడించారు . జివిఎంసి 40 వ వార్డు పరిధి పార్వతి నగర్ ప్రాంతానికి చెందిన రాజమండ్రి పైడి రాజు 38 గత నెల 9 వ తేదిన అదే ప్రాంతానికి చెందిన ఒ మహిళ బాత్రూం లో స్థానం చేస్తున్న సమయంలో తన సెల్ ఫోన్ లో చిత్రీకరించాడు . అతడిని గమనించిన మహిళ గట్టిగా కేకలు వేయడంతో ఆమెకుటుంబికులు అతడిని నిలదీశారు . దింతో ఆ మహిళ తనపై అసభ్యకరంగ ప్రవర్తించి తాను స్థానం చేస్తున్న సమయంలో విడియో తీయడమే కాక తనను కులం పేరుతో దూషించాడని ఎయిర్ పోర్టు గతంలో పిర్యాదు చెసింది . అయితే కేసు ఎస్ .సి. ఎస్ .టి. సెల్ పరిధిలోకి రావటంతో సి.పి. అదేశాల మేరకు గాజువాక ఎస్.సి. ఎస్.టి. సెల్ ఎ .సి.పి ప్రవీణ్ కుమార్ కేసు దర్యాప్తు చేపట్టారు. నింధితుడు తన సెల్ లో చిత్రాలు తొలగించడంతో పోలీసు లు నిందితుడి సెల్ ను బెకాప్ చేసి చిత్రాలను పరిశీలించారు . నేరం రుజువు కావడంతో పైడిరాజు ను మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. సమావేశంలో ఎయిర్ పోర్ట్ సి.ఐ మళ్ల శేషు పాల్గొన్నారు.

## బానాదిలో నేడు

# శ్రీఅభయాంజనేయస్వామి వారి తీర్ధమహెూత్సవం

## జిల్లా స్థాయి ఎడ్లపరుగు ప్రదర్శన



వేపాడ : మండలంలోని బానాది గ్రామంలో శ్రీఅభయాంజనేయ స్వామి వారి 12వ వార్షికోత్సవ తీర్ధ మహెూత్సవాలను బుధవారం అతివైభవంగా జరిపేందుకు సన్నాహాలు పూర్తి చేశారు. ఉదయం 6 గంటల నుంచే స్వామివారికి పూజా కార్యక్రమాలు, అర్చనలు నిర్వహిస్తారు. ప్రముఖ పాల వ్యాపారులు తుమ్మపూడి రమేష్‌బాబు, విజయలక్ష్మి దంపతుల ఆర్థిక సహకారంతో మధ్యాహ్నం 12 గంటల నుంచివేలాది మంది భక్తులకు అన్నసమారాధన జరుగుతుంది. అలాగే మధ్యాహ్నం 2 గంటల అనంతరం జిల్లాస్థాయి ఎడ్ల పరుగు ప్రదర్శన జరుగుతుంది. విజేతలకు రూ.10వేలు, 6వేలు, 4వేలు, 2వేలు, వెయ్యి రూపాయలు చొప్పున నగదు బహుమతులు అందజేస్తారు. పాల సంఘం అధ్యక్షులు గళ్ళరామచంద్రుడు, గళ్ళ చినరాముమాష్టారు, గళ్ళ ఎర్రునాయుడుల ఆర్థిక సహకారంతో భారీ స్థాయిలో బాణాసంచా కాల్పులు, రాత్రి 9 గంటలకు బాలనాగమ్మ బుర్రకథను కర్రి సత్యం కుమారులు పెదనాయుడు, దాలి నాయుడు, మాజీ సర్పంచ్ కర్రి యశోద, మాజీ ఉపసర్పంచ్ కర్రి తమ్మినాయుడు తదితరుల ఆర్థిక సహకారంతో ప్రదర్శించనున్నారు.

# అన్ని మండలాల్లో అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటు



విజయనగరం : భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ కృషికి ఏప్రిల్ 14న జరిగే 127వ జన్మదిన వేడుకల సందర్భంగా జిల్లాలోగల అన్ని మండలాలో వారి విగ్రహాలను నెలకొల్పటానికి జిల్లా పరిషత్ చైర్పర్సన్ డాక్టర్ శోభా స్వాతి రాణీ నిర్ణయించుకొని ఆమెదం తెలిపారు. దీంతో ఇప్పటికే కొన్ని మండలాలలో విగ్రహాలను నెలకొల్పడం జరిగింది. అంబేద్కర్ జన్మదినం నాటికి విగ్రహాలు ఏర్పాటే లక్ష్యంగా విగ్రహాలు తయారీని వేగవంతంగా చేస్తున్నారు.

# లైసెన్స్ లేకపోయిన, తాగి వాహనాలు నడిపినా చర్యలు తప్పవు

## పరవాడ ఎస్ఐ రమేష్



పరవాడ:పరవాడమండలములో ఎంతటివారైనాలైసన్సులేకపోయిన,తాగి వాహనాలునడిపినచట్టరిత్యచర్యలు తప్పదనిపరవాడట్రాఫిక్ ఎస్ఐ రమేష్ అన్నారు. మంగళవారము అయన విజయభాను ప్రతినిదితో మాట్లడూతూ పరవాడ మండలములో వాహనము నడిపేప్రతివ్యక్తికిడ్రైవింగ్ లైసన్సు తప్పనిసరిగా వుండాలని లేనిపక్షంలో చర్యలు తప్పవని అన్నారు. తాగి వాహనాలు నడిపిన వారికి జైలు తప్పదని ఈసందర్భంగాఅయనహెచ్చరించారు.వాహనదార్లట్రాపిక్ నిభంధనలునుపాటించకపోతే అటోనుసీజ్ చేస్తామనిఅన్నారు. ద్వీచక్రవాహనదారులు ప్రతిఒక్కరుహెల్మెట్ తప్పనిసరిగా దరించాలని లేనిపక్షంలో కేసులునమోదుచేస్తామనిఅన్నారు. హెల్మెట్ దరించడము వలనప్రాణరక్షణకోసము ఉపయోగపడ తుందనిఈసందర్భంగా అయన తెలిపారు.

# శ్రీరామ కల్యాణం ఆహ్వాన పత్రిక పంపిణీ

యలమంచిలి రూరల్ : మున్సిపాలిటీ పరిధిలో కొత్తపేట కాలనీ సీతారామాలయంలో శ్రీరామ నవమి సందర్భంగా నిర్వహించనున్న శ్రీరామ కల్యాణానికి ఆహ్వానిస్తూ శుభపత్రికలను పంపిణీ చేశారు. ఈ కల్యాణ మహోత్సవంలో అందరూ పాల్గనాలని కోరుతూ సంప్రదబద్ధంగా కల్యాణ ఆహ్వానం పత్రికలు అందజేశారు. భక్తులు ఇంటింటా తిరుగుతూ మహిళలకు నుదుట బట్టు పెట్టి ఆహ్వానపత్రాలు అందజేశారు. సీతారాముల ఆలయంలో శ్రీరామ నవమి రోజు జరిగే స్వామిలోరి పెళ్లికి రావాలని భక్తులను ఆహ్వానిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు స్థానిక మహిళలు అధిక సంఖ్యలో ఉన్నారు.

**IN THE HONOURABLE COURT OF THE ADDITIONAL FAMILY COURT AT VISAKHAPATNAM.**

**FCOP 533/2016**

**Between:**
**Nidadavolu Vasantha Venkata Lakshmi** ...Petitioners

**And:**
**Nidadavolu Dhana Raju** ...Respondent

**NOTICE**

**To,**
**Nidadavolu Dhana Raju,**
**S/o. Appala Raju, Hindu, 38 years,**
**Business at Kothavalasa Village,**
**Near Nookalamma Temple, Vizianagaram Dist.**
**R/at Butchirajupalem**
**Visakhapatnam.**

Please take notice that the above named Petitioners has instituted the above case against you and the same stands posted to **16.04.2018** for your appearance, on that day at **10-30 A.M.** you should appear before the aforesaid Honourable Court either in person or through an Advocate without fail, else the matter will be determined in your absence, ex-parte.

**N.Ravi Sekhar,**
**Advocate**
**Visakhapatnam.**
**Cell No: 90595 42508**

# కేంద్ర మంత్రిని కలిసిన మంత్రి మల్లాడి



యానాం : కేంద్ర ప్రభుత్వం నుండి యానాంకు రావలసిన నిధుల విడుదలకై కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి రాధా మోహన్ సింగను పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు కలిసి విజ్ఞప్తి చేశారు.

మంగళవారం ఉదయం యానాం నుండి వైజాగ్ చేరుకుని అక్కడి నుండి నేరుగా ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రితో పాటు మత్స్యశాఖ కార్యదర్శి శ్రీధరన్‌ను కలిసి మత్స్యకారులకు విడుదగల కావలసిన నిధులను తక్షణమే విడుదల చేయాలని ఆయనను కోరారు. సేవింగ్స్ స్కీంలో రావలసిన నాలుగు కోట్లు, జిఎస్‌పిసిమత్స్యకారులకు ఇవ్వవలసిన పరిహారం నిధులు, ఓఎన్‌జిసి కార్యకలాపాల వలన నష్టపోయే మత్స్యకారులకు జిఎస్‌టిసి గతంలో కుదుర్చుకున్న అగ్రిమెంట్ ప్రకారం నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి రాధామోహన్ సింగను కలిసి ఫ్రెంచ్ ఛానల్ కాలవల పనుల అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని ఆయన కోరారు.

## యానాం మార్కెట్ ఆశీలుపాట రూ. 7 లక్షల 66 వేలు

యానాం : నియోజకవర్గంలోని మార్కెట్ ఆశీలు వేలం పాట 7 లక్షల 66 వేల రూపాయలకు వేలంపాట దారుడు దక్కించుకున్నాడు.

మంగళవారం ఉదయం స్థానిక మునిసిపల్ కార్యాలయంలో మునిసిపల్ కమిషనర్ జి. గౌరిసరోజ, ఎ.ఇ., మెడిశెట్టి రామలింగేశ్వరరావు, నలుగురు వేలంపాట దారులు పాటలో పాల్గొనగా గతంలో వేలం పాట దక్కించుకున్న ప్రసాద్ 7 లక్షల 66 వేల 620 రూపాయలకు వేలం పాట దక్కించుకున్నాడు. అయితే వేలంపాట దారులు ఆశీలుపాట వసూలు ధరలను పెంచాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా ఆశీలు పాటల వలన తీవ్రంగా నష్టపోతున్నామని దీనిని దృష్టిలో పెట్టుకుని అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. ధరల పెంపుదల విషయం ప్రభుత్వమే నిర్ణయించుకోవలసి ఉంటుందని, తమ చేతులలో ఏమీ ఉండదని మునిసిపల్ కమిషనర్ గౌరి సరోజ స్పష్టం చేశారు.

## అంతర కళాశాలల నైపుణ్య పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

విశాఖపట్నం : సరికొత్త సాంకేతికతను జోడించి తమ నైపుణ్యాన్ని ప్రదర్శించడంతో పాటు లక్షలాది రూపాయలు బహుమతుల రూపంలో గెలుచుకునేందుకు నిర్వహిస్తున్న వెర్టెక్స్ 8.0 కార్యక్రమం లో పాల్గొనేందుకు ఆసక్తి కలిగిన ఇంజనీరింగ్ విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఎం వి జె కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి డాక్టర్ హమీమ్ షనావస్ తెలిపారు. ఏరోనాటికల్, ఆటోమొబైల్, సివిల్, ఐ టి, మెకానికల్, ఆటోమేషన్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ విభాగాల్లో ఇంజనీరింగ్ చెదివేవారి మెదడుకు పదును పెట్టే ఈ పోటీల్లో పాల్గొనేందుకు మార్చ్ 25లోగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. http://mvjce.edu.in/vertech లేదా 9620659690 నెంబర్లో సంప్రదించాలన్నారు. గతంలో తాము నిర్వహించిన ఈ కార్యక్రమాలకు 200కు పైగా కళాశాలలు హాజరయ్యారని విశాఖలో గల ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు ఇందులో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని అన్నారు.

# యడ్లకు ఘన సన్మానము

అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ సమావేశంలో అన్నవరం దేవస్థానం ట్రస్టీ,తొండంగి మండల అధ్యక్షుడు యడ్ల.బేతాళుడును నూతన కార్య వర్గ సభ్యులు శ్రీ పేరూరి. గాంధీ, హరగోపాల్, బోనగిరి. శ్రీనివాస్,అకౌంట్ వాసు, దాసరి. గణేష్, రాజేష్,దాసరి,నగేష్,దాసరి.ప్రసాద్ తదితరులు దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు.

## హెల్మెట్ వాడకంపై గాజువాక ట్రాఫిక్ పోలీసులు అవగాహన ర్యాలీ



గాజువాక: హెల్మెట్ వాడకంపై గాజువాక ట్రాఫిక్ విభాగం ఆధ్వర్యంలో గాజువాక ట్రాఫిక్ పోలీసులు అవగాహన ర్యాలీని నిర్వహించారు. మంగళవారం గాజువాక కూడలి నుంచి ఈ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు మాట్లాడుతూ మనిషి కన్నా ప్రాణం గొప్పదని, హెల్మెట్ లేకుండా వాహనాదారులు వాహనాలను నడపరాదని హెచ్చరించారు. వాహనాలను నడపడంవలన ప్రమాదాలకు లోనైనప్పుడు ప్రాణానికే ముప్పు ఉంటుందని, దీనిని వాహనదారులు గమనించాలని, తప్పని సరిగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్‌ను ధరించాలని కోరారు. అంతె కాకుండా వాహనదారులతో పాటు వెనుకనున్న వ్యక్తి కూడా హెల్మెట్ ధరించాలని లేని యెడల చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలను నడపడం చట్టరీత్యా నేరమని ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గాజువాక ఎస్సైలు రాజు, గణేష్, ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 108 కార్మికులకు 108 సమస్యలు

రావులపాలెం : 108 ఉద్యోగులుగా పనిచేస్తున్న ఇఎమ్‌టి, పైలట్‌లను ప్రభుత్వ కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించాలని రావులపాలెం 108 లో పనిచేస్తున్న ఉద్యోగులు ప్రభుత్వాన్ని డిమాండు చేసారు.

వారికి ప్రస్తుతం ఉన్న వేతనాలను 50% పెంచాలని, 12 గంటల డ్యూటీని కార్మిక చట్టాలననుసరించి 8 గంటల పనిదినాలుగా చేయాలని, తమ సమస్యలకు ప్రతి జిల్లాలో గ్రీవెన్స్ కమిటీ ఏర్పాటు చేయాలని, జివికె, ఎమ్రితో రావలసిన బయాకిలను వెంటనే చెల్లించాలని డిమాండు చేసారు. అలాగే ప్రతి మండలానికి 108 అంబులెన్సు సదుపాయాన్ని కల్పించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని, బివిజి కంపెనీతో పిఎఫ్, ఇఎస్ఐ, గ్రాడ్యుటీ బకాయిలు వెంటనే చెల్లించాలని, వాహనాలకు సంబంధించిన ఫిట్‌నెస్, ఇన్సూరెన్సు రెన్యువల్ చేయించాలని వారు డిమాండు చేసారు. వాహనాలకు మెకానిక్ ప్రోబ్లమ్స్, ఆక్సిజన్ వంటివి వెంటనే మరమ్మత్తులు చేయించాలని డిమాండు చేసారు.

## చిత్రలేఖనం పోటీలకు రావులపాలెం విద్యార్థినులు ఎంపిక



రావులపాలెం : స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు జాతీయ స్థాయి చిత్రలేఖన పోటీలకు ఎంపికైనట్లు ప్రదానోపాధ్యాయిని వై. నరసమాంబ తెలిపారు. ధనూకా అగ్రిటెక్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన చిత్ర లేఖన పోటీల్లో తమ స్కూలు విద్యార్థులు ప్రతిభ కనబరిచారని, రాష్ట్ర స్థాయిలో జరిగిన ఈ పోటీల్లో ఎస్. భాను ప్రసన్న ప్రథమ బహుమతికి 2వేలు, ద్వితీయ బహుమతి పొందిన ఎస్. రూపాదేవికి ఒక వెయ్యి, బి. ధనదివ్యలు తృతీయ బహుమతి రూ.500లు గెలుచుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జివి రమణ, ఎస్. శ్రీనివాస్, జి.వి. సత్య శేఖర్, ఇతర సిబ్బంది, సంగీత ఉపాధ్యాయులు డి.వి. మధుమూర్తి, ఉపాధ్యాయ సిబ్బంది, కంపెనీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక పంపా సత్రం నందు శ్రీ వాసవీ ఆర్యవైశ్య సంక్షేమ సమాజము యొక్క సర్వ సభ్య సమావేశం అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు శ్రీ యడ్ల.బేతాళుడు (రాజా)అధ్యక్షతన జరిగిన ఈ కార్యవర్గ సమావేశంలో నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. ఈ నూతన కార్యవర్గ సభ్యులుగా సంఘ గౌరవ అధ్యక్షుడిగా గౌ.శ్రీ పేరూరి.గాంధీ,అధ్యక్షుడుగా దాసరి. హరగోపాల్,వైస్ ప్రెసిడెంట్ గా దాసరి.గణేష్ బాబు,కార్యదర్శిగా దాసరి.నగేష్, సహాయ కార్యదర్శిగా దాసరి.ప్రసాద్ మరియు కోశాధికారిగా బోనగిరి.శ్రీనివాస్ లను ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ తా మంతా సంఘ అభివృద్ధికై అహర్నిశలూ కృషి చేస్తామని మరియు త్వరలో నిర్మించబోవు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం నిర్మాణంలో తమ వంతు సహాయ సహకారములు అందిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు,పెద్దలు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్ల పద్ధతి మారకపోతే ఉద్యమం

### సిఐటియుసి హెచ్చరిక

విజయనగరం: మున్సిపల్ కౌన్సిల్ ఇచ్చిన ఒప్పందాలను కాంట్రాక్టర్లు అమలు చేయకుండా కార్మికులను వేధిస్తున్నారని... వారి పద్ధతి మార్చుకోకపోతే ఉద్యమం తప్పదని సిఐటియుసి జిల్లా అధ్యక్షులు టి.వి.రమణ హెచ్చరించారు. మంగళవారం స్థానిక మున్సిపల్ భవనం వద్ద కార్మికుల సమస్యలపై ఆందోళన నిర్వహించారు. పురపాలక సంఘంలో 275 మంది పారిశుధ్య పనివారలు ఉన్నారని వారికి ఆగష్టు 8వ తేదీ 2016 నుంచి 12వేల రూపాయలు వేతనం ఇవ్వాలని అయితే అయితే 151 ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఆ మొత్తం కార్మికులకు చెల్లించకుండా పురపాలక సంఘ ఖాతాలో ఉంచారని వెంటనే ఆ ఎరియల్స్ చెల్లించాలని కోరారు. 2009 నుంచి ప్రావిడెంట్ ఫండ్ జమ చేయలేదని, అయిదు ఏళ్ళుగా వాటి బకాయి ఉందని తెలిపారు.చ వాటర్ వర్క్స్ కార్మికులకు 19వే రూపాయలు ఇవ్వాలని అయితే, మున్సిపల్ యంత్రాంగంతో ఉన్న ఒప్పందాన్ని మరిచి కాంట్రాక్టర్లు ప్రతీ కార్మికుని దగ్గర 200 రూపాయల నుంచి 1500 రూపాయలు బలవంతంగా వసూలు చేస్తున్నారని అడిగితే బెదిరింపులకు దిగుతున్నారని ఆయనన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మున్సిపల్ యంత్రాంగం చలించకపోతే పోరాటం ఉధృతం చేయవలసి ఉందని ఆయన తెలిపారు.

## ప్రతిభకు పట్టం కట్టేందుకే పురస్కారాలు

**- పోలీస్‌శిక్షణా కళాశాల ప్రిన్సిపాల్ రాజశిఖామణి**

విజయనగరం : ప్రతిభకు పట్టం కట్టేందుకే పురస్కారాలు దోహదపడతాయని పోలీస్‌శిక్షణా కళాశాల ప్రిన్సిపాల్ రాజశిఖామణి అన్నారు. ఎలయన్స్‌క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం లార్వెన్స్ పాఠశాలలో జరిగిన రాష్ట్రస్థాయి ఉగాది పురస్కార ప్రదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతీ ఒక్కరిలో సహజసిద్ధంగా శక్తి సామర్థ్యాలు ఉంటాయని, వాటిని వెలికితీయాలని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయిలో విభిన్న రంగాలలో ప్రతిభ కనబరుస్తున్న 26 మందికి పిటిసి ప్రిన్సిపాల్ రాజశిఖామణి, ఎలయన్స్‌క్లబ్ గవర్నర్ సముద్రాల గురుప్రసాద్, కేబినెట్ సెక్రెటరీ పిన్నింటి సూర్యనారాయణ, భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు బవిరెడ్డి శివప్రసాదరెడ్డి, శుభకర సర్వీస్ సొసైటీ అధ్యక్షులు పులిపాటి రామారావు ఉగాది పురస్కారాలను ప్రదానం చేసారు. మృదంగ విద్వాంసురాలు డాక్టర్ మండపాక నాగలక్ష్మి, వయోలిన్ విద్వాంసురాలు కె.విజయలక్ష్మి, ట్రాఫిక్ డిఎస్పీ ఎల్ రాజేశ్వరరావు, ధార్మికవేత్త దాట్ల విజయరామరాజు, భాషా పరిరక్షణకు గాను డాక్టర్ స్వప్నహైందవి, తెలుగు సాహిత్యం నుండి మేడూరి సూర్యసత్య నారాయణమూర్తి, గార రంగనాథం, బొంతలకోటి శంకరరావు, తుంబలి శివాజీ, వంజరాపు శేషు, దూరి వెంకటరావు, ఇంద్రజాలికులు సి.హెచ్.శ్యామ్, శ్రీనివాస పండిట్, ఎస్.కె. సలీమ్, భరతనాట్యం విభాగంలో ఎం.సురేష్(తిరుపతి), ఎం.మానసజ్యోతి, తడవర్తి కుసుమిత, కె.వి.ఎస్. మోహనిక, అవధాని మరడాన శ్రీనివాసరావు, సేవారంగం నుండి జట్టు ట్రస్ట్(నూకం నాయుడు), గోల్డెన్ హెరిటేజ్ ఆఫ్ విజయనగరం( కె.ఆర్.కె. రాజు), మహిళల విభాగం నుండి మాచేపల్లి ఆశాజ్యోతి, ఎం.సుభద్రాదేవి, బాల సాహిత్యం నుండి బెలగాం భీమేశ్వరరావు, సోషల్ మీడియా విభాగం నుండి కె.విమలారాణి, సైకాలజిస్టు గోటేటి హిమబిందు తదితరులు పురస్కారాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో లార్వెన్స్ పాఠశాల డైరక్టర్లు మంచుకొండ అప్పలరాజు, రవ్వా శ్రీనివాసరావు, రామకృష్ణ, గోపాల్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయిని ఎలిశెట్టి ప్రమోద తదితరులు పాల్గొన్నారు.

## దుస్తులు పంపిణీ

గొలుగొండ : గ్యాస్ లీకై రెండు పూరిల్లు దగ్ధమై కట్టుబట్టలతో మిగిలి రెండు కుటుంబాల వారికి గుండుపాల ఎంపిటిసి కె.రవివర్మ నష్టపోయిన వారికి దుస్తులు పంపిణీ చేశారు. మండలంలో గుండుపాల గ్రామంలో దాలబోయిన నాగరాజు ఇంటి వద్ద గ్యాస్ లీకై మంటలు చెలరేగి రెండు పూరిల్లు దగ్ధమయ్యాయన్న సంగతి తెలిసిందే. తీవ్రంగా నష్టపోయిన రెండు కుటుంబాలకు రెండు జతల చొప్పన ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇళ్లుమంజూరుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుమ్మిడు రాధిక పాల్గొన్నారు.

# 'ఇంటి పిచ్చుకను కాపాడుకుందాం'



విశాఖపట్నం : ప్రపంచ పిచ్చుకల పరిరక్షణా రోజు సందర్భంగా "రండి... పిచ్చుకల సంతతి పెరగడానికి కృషి చేద్దాం" అనే నినాదంతో డాక్టర్ సూరపనేని విజయకుమార్ ఆధ్యక్షతన పర్యావరణ మార్గదర్శి వైశాఖి సంస్థ మార్చి 4 నుండి విశాఖ నగరంలోని అనేక విద్యా సంస్థల్లోనూ, మహిళా సంఘాలకు పిచ్చుకల పరిరక్షణపై అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా ఈరోజు (20 మార్చి 2018) ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో పిచ్చుకల పరిరక్షణపై నిర్వహించిన సదస్సులో విజయకుమార్ మాట్లాడుతూ పర్యావరణ మార్గదర్శి వైశాఖి టీమ్ నగరంలో పిచ్చుకలు కనిపిస్తున్న ప్రాంతాలను చాలా వరకూ గుర్తించింది. ఆయా ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలకు, విద్యార్థులకు ఇప్పటివరకు మట్టితో తయారు చేసిన పిచ్చుక గూళు 3 వేల వరకు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తామని, ఇంకా 10 వేల వరకు ఈ పిచ్చుక గూళ్లు అందుబాటులోకి తీసుకొస్తామని ఆయన అన్నారు. పిచ్చుకల పరిరక్షణకు నగరవాసులు వాటికి ఆహారం, నీరూ ఏర్పాటు చేసే విధంగా అవగాహన కల్పించడం అవి గూళ్ళు పెట్టుకోవడానికి అవసరమైన మట్టి గూళ్ళూ, కొబ్బరి బొండాలతో గూళ్ళూ, వెదురుతో గూళ్ళూ ఏర్పాటు చేసేందుకు అవసరమైన అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. "ప్రపంచ పిచ్చుకల రోజు" మొదట 2010 ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో నిర్వహించడం జరిగిందని తెలియజేసారు.

కిచెన్ గార్డెన్ ట్రైనర్ ఉషా గజపతి రాజు మాట్లాడుతూ, తమ ఇంటి టెర్రస్‌పై కూరగాయలు, కూరలు పెంచుతున్నాం. వాటితోపాటు పిచ్చుకలకు అవసరమైన ఆహారం, నీరు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. టెర్రస్ గార్డెనింగ్ చేయకముందు వాళ్ల ఇంటికి ఒక్క పిచ్చుక కానీ, ఏ ఇతర పక్షులు కూడా వచ్చేవి కావు, కానీ మేం ఈ కూరగాయలు అవి పండించడం మొదలుపెట్టిన తరువాత అనేక రకాల పక్షులు వారి ఇంటికి వస్తున్నాయని ఆమె తెలియజేసారు.

పిచ్చుక ప్రేమికుడు ప్రకాష్ మాట్లాడుతూ నేడు పిచ్చుకలు పూర్తిగా కనుమరుగైపోతున్నాయి. వాటిని మనం సంరక్షించుకోవాలి. గడిచిన 30 సంవత్సరాలుగా ఆయన తన ఇంటి వద్ద ప్రతి రోజు పిచ్చుకలకు గంట్లు, చోళ్లు, వరి కంకులు అందుబాటులో వుంచుతామని అన్నారు. నిరంతరం వాళ్ల ఇంటి వద్ద వందలాది పిచ్చుకలు ఉంటాయని అన్నారు. ఈ పిచ్చుకలు మానవ ఆవాసాలతో గట్టి సంబంధాన్ని కలిగి ఉంటాయి. అందుచేత వాటిని కాపాడుకోవాలని ఆయన అన్నారు.

దీని ద్వారా వారికి వృక్షజాలం, జంతుజాలం, జీవవైవిధ్యం ప్రాముఖ్యత తెలుస్తుంది. రైతులు రసాయన ఎరువులు, రసాయన క్రిమి సంహారకాలు వాడటం ఆపి వేయుటం ద్వారా వారి భాగస్వామ్యం తెలియజేయవచ్చు.

మన ఆకాశం నుండి, ఆవాసాల నుండి కనుమరుగవుతున్న మన చిన్న నాటి నేస్తం ఇంటి పిచ్చుకలను కాపాడుకోవడం. స్వచ్ఛభారత్‌లో భాగంగా ఆరోగ్యకరమైన వాతావరణాన్నీ మన చిన్నారులకు అందజేద్దాం. ఈ కార్యమ్రంలో పాల్గొనదలచిన వారు 9866815597, 7382420996, 7207835806 నెంబర్లను సంప్రదించండి.

ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ పి. లలిత, పర్యావరణ మార్గదర్శి వైశాఖ ప్రతినిధులు జె. రాజేశ్వరి, పి.వి. శిరీష, జి.సుష్మ కె. రోహిణి, మున్నీషా, కె. మల్లిక, బి. దుర్గాదేవి, పుష్పా, శ్యామలా, విజయ తదితరులు పాల్గొన్నారు.

## రావులపాలెంలో కైలాస భూమి కాలవాలంటూ వినతి




రావులపాలెం : జిల్లాలో అత్యధిక ఆదాయం కలిగి, వాణిజ్య పరంగా పేరు ప్రఖ్యాతలు గడించిన రావులపాలెం గ్రామ పంచాయితీకి కైలాస భూమి కొదువైంది. మేజర్ పంచాయితీగా ఉంటూ 25వేలు పైబడి జనాభా కలిగిఉండడమే కాకుండా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో అనేక ఉత్తమ అవార్డులు కలిగిన గ్రామ పంచాయితీకి మనిషి జీవిత తదనంతరం జరిగే కార్యక్రమానికి సరైన స్థలాన్ని కేటాయించకుండా ఇంతకాలం ఉండడం పంచాయితీ అధికారుల అసమర్థత అని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, నాయకులు చొరవ తీసుకొని కైలాసభూమి నిర్మాణాన్ని త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులకు, పాలక వర్గానికి స్థానికులు వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ అధ్యక్షులు కర్రి సుబ్బారెడ్డి, గొలుగూరి మునిరెడ్డి, ఎమ్‌పిటిసి కొండేపూడి రామకృష్ణ, నెం.1 శ్రీను, కొవ్వూరి సుధాకరరెడ్డి, ద్వారంపూడి మోహనరెడ్డి, కర్రి సురేంద్రరెడ్డి, అఖిలేష్ నాయుడు, కంకటాల పవన్ మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన సిఆర్‌సి నాటికల పోటీలు

రావులపాలెం : సిఆర్‌సి కాటన్ కళా పరిషత్ ఆధ్వర్యంలో 20 వ రాష్ట్ర స్థాయి నాటికల పోటీల్లో భాగంగా మంగళవారం నాటికలు చూపరులను ఆకట్టుకున్నాయి. ముందుగా సిఆర్‌సి కాటన్ కళా పరిషత్ అని సిఆర్‌సి రూపశిల్పి కళాపరిషత్ కన్వీనర్ డా॥ గొలుగురి వెంకటరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జనశ్రేణి విజయవాడ వారిచే గుర్తు తెలియని శవం, శ్రీ గణేష్ ఆర్ట్స్, గుంటూరు వారిచే తొక్కతీశారు, సిఆర్‌సి ప్రత్యేక ప్రదర్శనగా షాక్ ట్రీట్‌మెంటులు వీక్షకుల మదిలో నిలిచిపోయాయి. అనంతరం ఈ నాటికల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన వార్కి బహుమతులు అందజేసారు. ఈ ముగింపు కార్యక్రమంలో ప్రముఖ సినీ నటులు నాజర్, కోట శంకరరావు, సిఆర్‌సి అధ్యక్ష కార్యదర్శులు, మల్లిడి కనికిరెడ్డి, కర్రి అశోక్‌రెడ్డి, ఎమ్‌పిపి కోట చెల్లయ్య, ఛాంబర్ అధ్యక్షులు కర్రి సుబ్బారెడ్డి, ద్వారంపూడి వెంకటరెడ్డి, పలివెల త్రిమూర్తులు, వాడపల్లి ఆలయ చైర్మన్ కరుటూరి నరసింహారావు, కుడిపూడి శ్రీనివాస్, కల్లేపల్లి సూర్యనారాయణరాజు, సిహెచ్ గోపాలకృష్ణ, చెక్కల సూరిబాబు, రుద్రరాజు వెంకట సీతారామాంజనేయరాజు, మల్లిడి ఆంజనేయరెడ్డి, నల్లమిల్లి వీరరాఘవరెడ్డి, చిర్ల కనికిరెడ్డి, కొవ్వూరి సురేష్ కుమార్ రెడ్డి, ఎమ్‌వివిఎస్‌ఎస్‌ఆర్ కృష్ణంరాజు (రవిరాజు), మన్యం సుబ్రహ్మణ్యేశ్వరరావు, మల్లిడి రంగారెడ్డి, పెడసనగంటి సీతారామమూర్తి శర్మ అవధాని తదితరులు పాల్గొన్నారు.

# పవన్ అంటే ప్రేమ : నటి మాధవిలత



తనకు అగ్ర కథానాయకుడు పవన్ కల్యాణ్ అంటే చాలా ఇష్టమని నటి మాధవిలత అన్నారు. అంతేకాదు జనసేన పార్టీతో కలిసి ప్రజలకు సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఈ మేరకు ఆమె ఫేస్‌బుక్‌లో ఓ పోస్ట్ చేశారు.

నాకు పవన్‌కల్యాణ్ అంటే ప్రేమని గత పదేళ్లుగా ప్రతి ఇంటర్వ్యూలో చెప్పాను. నాకు ప్రజాసేవ అంటే చాలా ఇష్టం. అందుకే నక్షత్ర ఫౌండేషన్స్‌ను ప్రారంభించా. కానీ మద్దతుగా నిలిచేవారు, విరాళాలు ఇచ్చేవారు లేక సేవకు బ్రేక్ ఇచ్చాను. కానీ సేవ చేయాలనే ఆశ చావలేదు. ఆలోచించా.. పవన్ అంటే నాకు అంత ఇష్టం ఉన్నప్పుడు.. ఒక వ్యక్తిగా ఆయన జనసేన పెట్టినప్పుడు.. నేను ఎందుకు మద్దతు ఇవ్వకూడదు. పవన్‌కల్యాణ్ కోసం నేను దేనికైనా రెడీ అని ఆమె పోస్ట్‌లో పేర్కొన్నారు.మాధవిలత నచ్చావులే సినిమాతో కథానాయికగా ప్రేక్షకులకు పరిచయం అయ్యారు. ఆ తర్వాత స్నేహితుడుతో విజయం అందుకున్నారు. అరవింద్ 2, ఉసురు తదితర చిత్రాల్లో కనిపించారు. చిత్ర పరిశ్రమలో తనకు లైంగిక వేధింపులు ఎదురయ్యాయని, వీటిని అడ్డుకున్నందుకు అవకాశాలు తగ్గిపోయాయని ఆమె ఓ ఇంటర్వ్యూలో ఆవేదన వ్యక్తం చేశారు.

# దక్షిణాది హీరోలు చాలా పవర్‌ఫుల్

## రెండు గంటల ముందుగానే షూటింగ్‌కు రావాలి : రాధికా ఆప్టే



నటిగా రాధికా ఆప్టేకు దక్షిణాది పరిశ్రమలో మంచి గుర్తింపు ఉంది. రక్తచరిత్ర, లయన్, లెజెండ్ చిత్రాల్లో ఆమెకు మంచి పాత్రలే దక్కాయి. అయితే దక్షిణాది పరిశ్రమలో పనిచేయడం చాలా ఇబ్బందికరంగా ఉంటుందని అంటున్నారు రాధిక. బాలీవుడ్ నటి నేహా ధుపియా హోస్ట్ చేస్తున్న నో ఫిల్టర్ చాట్ షోలో రాధిక పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దక్షిణాది పరిశ్రమ గురించి ప్రస్తావించారు. నటిగా పరిశ్రమలోకి వచ్చినప్పుడు దక్షిణాది చిత్రాల్లో నటించాను. అది నాకు చాలా ఇబ్బందికరంగా అనిపించేది. పారితోషికం బాగానే ఇస్తారు కానీ అందుకు తగినట్లు చాలా కష్టపడాల్సి ఉంటుంది. నేను చేసిన సినిమాల్లో హీరోలకే ప్రాధాన్యత ఉండేది. దక్షిణాది హీరోలు చాలా పవర్‌ఫుల్. సెట్స్‌కు రెండు గంటల ముందుగానే రావాలి. హీరోలు వచ్చే వరకూ ఎదురుచూడాలి. కాస్త భిన్నంగా ట్రీట్ చేస్తుంటారు. అని చెప్పుకొచ్చారు.


ప్యాడ్‌మ్యాన్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన రాధిక.. ప్రస్తుతం ఐదు చిత్రాలతో బిజీగా ఉన్నారు. వాటిలో రెండు హిందీ, మూడు హాలీవుడ్ చిత్రాలు ఉన్నాయి.

# మూడు రుతువుల ప్రణయం



వనితిన్, మేఘా ఆకాష్ జంటగా నటిస్తున్న చిత్రం ఛల్ మోహన్‌రంగ. శ్రేష్ఠ్ మూవీస్, పవన్‌కల్యాణ్ క్రియేటివ్ వర్క్స్ పతాకాలపై ఎన్. సుధాకర్‌రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కృష్ణ చైతన్య దర్శకుడు. ఏప్రిల్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్నది. ఈ చిత్ర గీతాల పూర్తి ఆల్బమ్‌ను ఇటీవలే చిత్రబృందం విడుదలచేసింది. ఈ సందర్భంగా నిర్మాత మాట్లాడుతూ కుటుంబ విలువలతో కూడిన వినోదభరిత చిత్రమిది. వర్షాకాలంలో కలుసుకొని, శీతాకాలంలో ప్రేమించుకొని వేసవి కాలంలో విడిపోయిన ఓ జంట కథ ఇది. రుతువులకు, ఆ జంట ప్రేమకథకు ఉన్న సంబంధమేమిటన్నది ఆకట్టుకుంటుంది. తమన్ అద్భుతమైన బాణీలనిచ్చారు. ప్రతి పాట చక్కటి సాహిత్యపు విలువలతో వీనులవిందుగా ఉంటుంది. ఇటీవల విడుదలైన మూడు పాటలకు చక్కటి స్పందన లభిస్తున్నది. ఇందులో నితిన్ పాత్ర చిత్రణ కొత్త పంథాలో వుంటుంది. చక్కటి వినోదాన్ని మేళవించి దర్శకుడు కృష్ణచైతన్య ఈ చిత్రాన్ని ఓ అందమైన దృశ్యకావ్యంగా మలిచాడు. ఈ సినిమాకు మావనీయ విలువలతో త్రివిక్రమ్ గొప్ప కథను అందించాడు. అమెరికా, ఊటీ, హైదరాబాద్‌లోని అందమైన ప్రదేశాల్లో సినిమాను చిత్రీకరించాం అని తెలిపారు. నరేష్, లిజి, రోహిణి, రావురమేష్, సంజయ్‌స్వరూప్, ప్రభాస్ శ్రీను ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: ఎస్.ఎస్. తమన్, కెమెరా: నటరాజ సుబ్రమణియన్, సమర్పణ: నిఖితారెడ్డి.

# మోస్ట్ వాంటెడ్ అబ్బాయి..



మోస్ట్ వాంటెడ్ అబ్బాయి అంటూ కాజల్.. వాస్తు సూపర్ అమ్మాయి అంటూ కళ్యాణ్ రామ్ రొమాన్సులో మునిగి తేలుతున్నారు. వీరిద్దరూ జంటగా తెరకెక్కుతున్న ఎమ్మెల్యే చిత్రం తొలి పాటను చిత్ర యూనిట్ యూట్యూబ్‌లో విడుదల చేసింది. అర్మనీ సూటు, అడిడాసు బూటు.. అదిరే నీ కటౌటు మస్తుగున్నదే! బాపురే భలే స్వీటు, బెల్జియం చాకల్లేటు. ఫ్యూజులే పేలిపోయేట్టు గుంజుతున్నదే అంటూ మొదలయ్యే ఈ పాట మ్యూజిక్ ప్రియులకు భలే నచ్చేస్తుంది. మోస్టు వాంటెడ్ అబ్బాయి.. ముగించు డోలు, సన్నాయి. ఐ వాంటు బూస్టు బుజ్జాయి. వాస్తు సూపర్ అమ్మాయి. వయస్సు పీచు మిఠాయి.. కొసరు కానుకిచ్చేయి అంటూ రామజోగయ్య శాస్త్రి చక్కని పదాలతో ఈ పాటను అల్లేశారు. ఉపేంద్ర మాదవ్ దర్వకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాను మార్చి 23న విడుదల చేయడానికి సన్నహాలు చేస్తున్నారు. మరి ఈ మంచి లక్షణాలున్న అబ్బాయి (MLA) ప్రేక్షకులను మెప్పిస్తాడో లేదో చూడాలి. ఈ సినిమాను మణిశర్మ సంగీతం అందించారు.

# నాయికా ప్రియం





ఏ భాషా చిత్రసీమలోనైనా పారితోషికాల ప్రస్తావనంతా కథానాయకుల చుట్టే తిరుగుతుంది. అగ్ర హీరోలతో పోల్చితే కథానాయికలు అందుకునే పారితోషికం చాలా తక్కువగానే ఉంటుంది. అయితే ప్రస్తుతం ఈ ధోరణిలో గణనీయమైన మార్పు కనిపిస్తున్నది. ముఖ్యంగా బాలీవుడ్‌లో అగ్ర కథానాయికలు అక్కడి స్టార్ హీరోలతో సమానమైన రెమ్యునరేషన్‌ను అందుకుంటూ వార్తల్లో నిలుస్తున్నారు. గత కొన్నేళ్లుగా బాలీవుడ్‌లో కథానాయికా ప్రాధాన్యత వున్న చిత్రాల రూపకల్పన ఎక్కువైంది. నాయికల పాత్రల్ని శక్తివంతంగా ఆవిష్కరించే ట్రెండ్ ఊపందుకుంది. దీంతో అగ్ర నాయికలపై భారీ వ్యయం చేయడానికి నిర్మాతలు ముందుకొస్తున్నారు. ఈ క్రమంలో వారి పారితోషికాలు ఆకాశాన్నంటుతున్నాయి.

**దీపికాపదుకునే -15కోట్లు**

ప్రస్తుతం ఒక్కో సినిమాకు ఈ బెంగళూరు సుందరి తీసుకునే పారితోషికం అక్షరాల 15కోట్లు. 2007లో ఓం శాంతి ఓం చిత్రంతో బాలీవుడ్‌లో తెరంగేట్రం చేసిన ఈ దక్షిణాది సొగసరి దశాబ్దకాలంలోనే తారాపథంలో అగ్రస్థానానికి చేరుకుంది. లవ్ ఆజ్ కల్ కాక్‌టెయిల్ యే జవానీ హై దీవానీ చెన్నై ఎక్స్‌ప్రెస్ రామ్‌లీలా పికూబాజీరావు మస్తాని...తాజాగా పద్మావత్ చిత్రాలు దీపికాపదుకునే ప్రస్థానానికి బాటలు వేశాయి. ఇప్పటివరకు 23 చిత్రాల్లో నటించి వాటిలో అత్యధిక విజయాల్ని దక్కించుకుంది. ఆమె టైటిల్ పాత్రలో నటించిన పద్మావత్ దాదాపు 500కోట్లకుపైగా వసూళ్లను సాధించింది. అసమాన త్యాగశీలి అయిన మహారాణి పద్మావతి పాత్రలో ఆమె అభినయానికి ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు ఫిదా అయ్యారు. పద్మావత్ అఖండ విజయంతో దీపికాపదుకునే తన పారితోషికాన్ని అనూహ్యంగా పెంచిందని బాలీవుడ్ ట్రేడ్ వర్గాలంటున్నాయి. ప్రస్తుతం ఆమె ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వంలో జీరో అనే చిత్రంలో నటిస్తున్నది.

**కంగనారనౌత్ -14కోట్లు**

కెరీర్ ఆరంభంలో ఎన్నో ఒడిదుడుకుల్ని ఎదుర్కొంది ఈ హిమాచల్ సుందరి. గ్యాంగ్‌స్టర్ (2006) చిత్రంతో పరిశ్రమకు పరిచయమైంది కంగనారనౌత్. ఓ లమ్హే లైఫ్ ఇన్ మెట్రో ఫ్యాషన్ రాజ్ వన్స్ అప్ ఆన్‌ఏ టైమ్ ఇన్ ముంబయిక్రిష్-3 తను వెడ్స్ మను క్వీన్ తను వెడ్స్ మను రిటర్న్స్ చిత్రాలు ఆమెకు స్టార్‌డమ్‌ను తీసుకొచ్చాయి. ఫ్యాషన్, క్వీన్, తను వెడ్స్ మను చిత్రాలకుగాను మూడుసార్లు జాతీయ అవార్డుల్ని అందుకుని సంచలనం సృష్టించింది. గత రెండేళ్లుగా సరైన విజయాలు అందుకోలేకపోయినా నటిగా ఆమె ప్రతిభాసామర్థ్యాలపై వున్న భరోసాతో దర్శకనిర్మాతలు భారీ పారితోషికాన్ని ఆఫర్ చేస్తున్నారు. ముఖ్యంగా లేడీ ఓరియెంటెడ్ సినిమాల కోసం ఆమె బెస్ట్ ఛాయిస్ అనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ప్రస్తుతం కంగనారనౌత్ మణికర్ణిక చిత్రంలో నటిస్తున్నది. ఝాన్సీలక్ష్మీబాయి జీవిత కథ ఆధారంగా చారిత్రక కథాంశంతో రూపొందిస్తున్న ఈ చిత్రానికి క్రిష్ దర్శకత్వం వహిస్తున్నారు.

**ప్రియాంక చోప్రా-12కోట్లు**

దాదాపు పదహారేళ్ల సుదీర్ఘ కెరీర్‌లో ఎన్నో విజయంతమైన చిత్రాల్ని ఖాతాలో వేసుకుంది ప్రియాంకచోప్రా. ప్రస్తుతం ఆమెను గ్లోబల్‌స్టార్‌గా అభివర్ణిస్తున్నారు. అమెరికా టీవీ సీరిస్ క్వాంటికోతో ప్రపంపవ్యాప్తంగా గుర్తింపును సంపాదించుకుంది. ప్రస్తుతం ఈ అమ్మడు హాలీవుడ్ సినిమాలకే పరిమితమైపోయింది. అక్కడ ఇజ్ ఇన్ట్ ఇట్ రొమాంటిక్ ఏ కిడ్ లైక్ జేక్ చిత్రాల్లో నటిస్తున్నది. దాదాపు రెండేళ్లుగా బాలీవుడ్‌కు దూరంగా వుంటున్నా ఆమెకున్న క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. పాత్రల పరంగా ఎలాంటి సవాళ్లకు వెనుకాడని నైజం కావడంతో ప్రియాంకకు చక్కటి డిమాండ్ వుందంటున్నారు. హాలీవుడ్‌లో నటిస్తూనే మరో వైపు నిర్మాణరంగంలోకి అడుగుపెట్టింది. మరాఠీ, సిక్కిం, పంజాబీ భాషల్లో చిత్ర నిర్మాణాల్ని చేపడుతున్నది.

**కరీనాకపూర్ -10కోట్లు**

బాలీవుడ్‌లో కరీనాకపూర్‌ది 18ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానం. కమర్షియల్ చిత్రాలతో పాటు ఎన్నో ప్రయోగాత్మక పాత్రలతో విలక్షణ నాయికగా పేరు తెచ్చుకుంది. తల్లి అయిన తర్వాత సెలెక్టివ్‌గా సినిమాల్ని చేస్తున్నది. గత రెండేళ్లలో భజరంగీ భాయిజాన్, ఉడ్తాపంజాబ్ చిత్రాల్లో సత్తాచాటింది. ప్రస్తుతం వీర్ ది వెడ్డింగ్ అనే చిత్రంలో నటిస్తున్నది. కథానాయిక పాత్రలకు దూరంగా వుంటున్నప్పటికి.. సీనియర్ నాయిక కావడం, గతంలో పలు విజయవంతమైన హీరోయిన్ ఓరియెంటెడ్ చిత్రాల్లో నటించిన అనుభవం వుండటంతో కరీనాకపూర్ డిమాండ్ కొనసాగుతుందంటున్నారు.

**అనుష్కశర్మ-8కోట్లు**

సమకాలీన బాలీవుడ్ పరిశ్రమలో చక్కటి ప్రతిభావంతురాలై నటిగా అనుష్కశర్మకు పేరుంది. రబ్‌నే బనాదీ జోడీ (2008) చిత్రంతో బాలీవుడ్ అరంగేట్రం చేసిన ఈ సుందరి అనతికాలంలోనే అగ్ర నాయికగా ఎదిగింది. బ్యాండ్ బాజా బారత్ జబ్ తక్ హై జాన్ పీకే ఎన్.హెచ్.10 సుల్తాన్ ఏ దిల్‌హై ముష్కిల్ జబ్ హ్యారీ మెట్ సెజల్ పరి చిత్రాల్లో అద్భుతాభినయంతో ఆకట్టుకుంది. నిర్మాతగా మారి ప్రయోగాత్మక ఇతివృత్తాల్ని తెరకెక్కిస్తూ అభిరుచిని చాటుకుంటున్నది. ఏ పాత్రనైనా ఇట్టే ఆకళింపు చేసుకొని దానికి పరిపూర్ణంగా న్యాయం చేయడం అనుష్కశర్మ బలమని చెబుతారు. ప్రస్తుతం ఆమె సంజు సుయి ధాగా జీరో చిత్రాల్లో కథానాయికగా నటిస్తున్నది.






# నగర వ్యాప్తంగా 100 ఉచిత వైద్య శిబిరాలు

## ఎమ్మెల్సీ డాక్టర్ ఎమ్‌వివిఎస్ మూర్తి



సాగర్‌నగర్ : ఆర్థిక సమస్యలు, దూరాభారం వల్ల అనారోగ్యానికి గురయినా వైద్యం చేయించుకోలేని పరిస్థితులు ఎదుర్కొంటున్న వివిధ వర్గాల ప్రజలకు నాణ్యతతో కూడిన వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేయాలని ఎన్‌టిఆర్ సేవా సమితి ట్రస్ట్, ఎమ్‌పిఎమ్ ట్రస్టు నిర్ణయించాయని రాష్ట్ర శాసన మండలి సభ్యుడు, ఎమ్‌పిఎమ్ ట్రస్టు వ్యవస్థాపకులు డాక్టర్ ఎమ్‌వివిఎస్ మూర్తి పేర్కొన్నారు. స్థానిక 19వ వార్డు భానోజినగర్‌లో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. ట్రస్ట్ తరపున నగరంలోని అన్ని వార్డులలో 100 ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు. గీతం దంత వైద్య కళాశాల -ఆసుపత్రి, గీతం జిమ్‌సర్ వైద్యాలయం సౌజన్యంతో జరిగే వైద్య శిబిరాలలో దంత వైద్య పరీక్షలు, కంటి పరీక్షలు, సాధారణ వైద్య సేవలతో పాటు స్త్రీలు, గర్భిణీలు, చిన్న పిల్లలు సహితం ఆరోగ్య పరీక్షలు చేయించుకునేందుకు వీలుగా 20 మందిలో వైద్య బృందాలను అందుబాటులో ఉంచుతున్నామన్నారు. వైద్య శిబిరాలలో ఆరోగ్య పరీక్షల ద్వారా వైద్య తీవ్రతను బట్టి అవసరమైన వారికి ఆసుపత్రులలో స్వస్థత చేకూరే వరకు ఉచిత చికిత్స అందిస్తామని, నగర ప్రజలు ఈ శిబిరాలను ఉపయోగించుకోవాలని సూచించారు.

జిమ్‌సర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్యామప్రసాద్ ఆసుపత్రి వైద్య సేవలను వివరించారు. అవసరమైన వారికి జిమ్‌సరి వైద్య వాహనం ద్వారా ఆసుపత్రికి తీసుకెళ్ళి ఉచిత చికిత్సలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో దాదాపు 500 మంది స్థానికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.

శిబిరానికి హాజరైన వారిలో అధికంగా మహిళలు, చిన్న పిల్లలు ఉన్నారు. ఎన్‌టిఆర్ సేవాసమితి ట్రస్టు ప్రతినిధులు ఆళ్ల శ్రీనివాసు, దేవారెడ్డి, పి.వి.రామరెడ్డి, వెంకినాయుడు, స్థానికసామాజిక కార్యకర్తలు భోగి భారతి, ఆశలేష, ఉష, కాళ్ల ఆనందు, డిల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# వెంకయ్య నాయుడు అనూహ్య నిర్ణయం...



న్యూఢిల్లీ: 12 రోజులుగా సభా కార్యక్రమాలు సవ్యంగా జరగకపోవడంతో రాజ్యసభ చైర్మన్ ఎం. వెంకయ్యనాయుడు అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. పెద్దల సభలోని ఎంపీల కోసం రేపు ఆయన ఏర్పాటు చేసిన విందును రద్దు చేశారు. ఈ డిన్నర్ కోసం గత వారంలోనే అన్ని ఏర్పాట్లూ పూర్తయ్యాయి. విందు గురించి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ప్రధాని నరేంద్ర మోదీ సహా అధికార, విపక్షాలకు చెందిన నాయకులు, పలువురు ఫ్లోర్ లీడర్లకు వెంకయ్య నాయుడు ఇప్పటికే చెప్పేశారు. ఆహ్వాన పత్రాలు కూడా సిద్ధం చేశారు. అయితే కనీసం ఆహ్వానాలు పంపేందుకు ఒక్కరోజు ముందైనా రాజ్యసభ సాధారణ స్థితికి వస్తుందని వెంకయ్య నాయుడు ఆశించారు.బడ్జెట్ సమావేశాలు ప్రారంభమై మూడో వారంలోకి కూడా అడుగుపెట్టడంతో సోమవారం నాటికైనా పరిస్థితి అదుపులోకి వస్తుందని ఆయన భావించినప్పటికీ అలా జరగలేదు.

ఈ నేపథ్యంలో రోజువారీ భేటీలో భాగంగా ఇవాళ వెంకయ్య నాయుడు ఫ్లోర్ లీడర్లతో సమావేశమయ్యారు. సభా కార్యకలాపాలు సాగకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ రేపు జరగాల్సిన విందును రద్దు చేస్తున్నట్టు తెలిపారు. రెండు వారాలకు పైగా సభ జరగకపోయినప్పటికీ విందు ఏర్పాటు చేయడం సముచితం కాదని వెంకయ్య నాయుడు భావిస్తున్నట్టు సమాచారం. దీంతో ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రత్యేకంగా ఢిల్లీ రప్పిస్తున్న వంటవాళ్లను కూడా తమ రైలు టికెట్లు రద్దు చేసుకోవాలంటూ సోమవారమే చెప్పేశారు. గత వారం కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో ఎంపీల కోసం జరిగే బ్యాడ్మింటన్ టోర్నమెంటును ప్రారంభించేందుకు కూడా వెంకయ్య నాయుడు తిరస్కరించారు.

# కోహ్లీకి ఇన్‌స్టాగ్రాం అవార్డు



ముంబయి: భారత క్రికెట్ జట్టు సారథి విరాట్ కోహ్లీకి ఇన్‌స్టాగ్రాం అవార్డు దక్కింది. ప్రముఖ సామాజిక మాధ్యమం ఇన్‌స్టాగ్రాం తాజాగా కొన్ని అవార్డులు ప్రకటించింది. అందులో మోస్ట్ ఎంగేజ్డ్ అకౌంట్ అవార్డును కోహ్లీ సొంతం చేసుకున్నాడు. 2017 ఏడాదికి గాను ఇన్‌స్టాగ్రాం ఈ అవార్డులను ప్రకటించింది.

కోహ్లీ సామాజిక మాధ్యమాల్లో ఎంత చురుకుగా ఉంటాడో అందరికీ తెలిసిందే. ఎప్పటికప్పుడు విశేషాలను ట్విటర్, ఇన్‌స్టాగ్రాం ద్వారా పోస్ట్ చేస్తూవుంటాడు. గత ఏడాది డిసెంబరులో బాలీవుడ్ నటి అనుష్క శర్మను వివాహం చేసుకున్న విషయం కూడా కోహ్లీ సామాజిక మాధ్యమాల ద్వారానే వెల్లడించిన సంగతి తెలిసిందే. కోహ్లీ ఇన్‌స్టాగ్రాం ఖాతాకు సుమారు 2 కోట్ల మంది ఫాలోవర్లు ఉన్నారు. తాను పెట్టిన ప్రతి పోస్టుకు లక్షల్లో లైక్‌లు వస్తుంటాయి. ఎక్కువ లైక్‌లు, కామెంట్లు వచ్చే ఖాతాకు ఇచ్చే మోస్ట్ ఎంగేజ్డ్ అకౌంట్ అవార్డును కోహ్లీకి దక్కింది.

ఇన్‌స్టాగ్రాం ప్రకటించిన మరిన్ని అవార్డుల వివరాలు, విజేతలు ఎవరో తెలుసుకుందాం.

## అంగరంగ వైభవంగా పద్మ పురస్కారాల ప్రదానోత్సవం



న్యూఢిల్లీ : పద్మ పురస్కార గ్రహీతలతో రాష్ట్రపతి భవన్ మంగళవారం కళకళలాడింది. తళతళ మెరిసే కాంతుల్లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీ పురస్కార గ్రహీతలను సత్కరించారు. 85 మందికి భారతదేశ అత్యున్నత పౌర పురస్కారాలను ప్రదానం చేశారు. పురస్కారాల గ్రహీతల్లో సంగీత దర్శకుడు ఇళయరాజా, ఆరెస్సెస్ సిద్ధాంతకర్త పరమేశ్వరన్ తదితరులు ఉన్నారు. ఈ జాబితాలో 10 ఆసియాన్ దేశాలకు చెందిన 10 మంది కూడా ఉన్నారు. తెలుగు తేజం షట్లర్ కిదాంబి శ్రీకాంత్ పద్మశ్రీ పురస్కారాన్ని స్వీకరించారు. ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఆయన మంత్రివర్గ సహచరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ ఏడాది మూడు పద్మ విభూషణ్ పురస్కారాలు, 9 పద్మ భూషణ్ పురస్కారాలు, 72 పద్మశ్రీ పురస్కారాలను కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ప్రకటించిన సంగతి తెలిసిందే.

# కళా ఆసుపత్రిలో సుందరాకాండ పారాయణం



## శ్రీరామ నవమి ఉత్సవాలు

శ్రీరామ నవమి ఉత్సవాలలో భాగంగా ఈ నెల 31వ తేదీన వైదిక విజ్ఞాన విపంచి ధార్మిక సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక శంకరమఠం ఆలయ ప్రాంగణంలో సీతారామ కల్యాణం, పట్టాభిషేకం నిర్వహించనున్నట్లు వైదిక విజ్ఞాన విపంచి ధార్మిక సేవా సంఘం గౌరవాధ్యక్షుడు డాక్టర్ పైడి వెంకట రమణమూర్తి తెలియజేశారు.

ఈ కల్యాణంలో భక్తులందరూ పాల్గొని శ్రీ సీతారామచంద్రుల కృపకు పాత్రులు కాగలరని కోరారు.



విశాఖసిటీ : స్థానిక ద్వారకా నగర్‌లో ఉన్న కళా ఆసుపత్రిలో సంగీత జన కళ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం కళా ఆసుపత్రి అధినేతలు డాక్టర్ పైడి వెంకట రమణమూర్తి, కళావతి పుణ్యదంపతులు ఏర్పాటు చేసిన సుందరాకాండ పారాయణ సంకీర్తనంతో కళా ఆసుపత్రి ప్రాంగణం మారుమోగిపోయింది. వివిధ సంఘాల భజన బృందాలు , చిన్నారుల సుందరా కాండ పారా యణం విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం భజన బృందాలకు, భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

ఈ సంకీర్తనలో కళా హాస్పిటల్ అధినేతతో పాటు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చొక్కాకుల వెంకటరావు, భార్గవ నాయుడు, వైదిక విజ్ఞాన విపంచి ధార్మిక సేవా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్వల్ప లాభాలతో సరి..

ముంబయి: వరుస నష్టాల నుంచి దేశీయ మార్కెట్లు కాస్త కోలుకున్నాయి. అమెరికా ఫెడ్ వడ్డీ రేట్ల పెంపు భయాలతో ట్రేడింగ్ ఆద్యంతం లాభనష్టాల్లో ఊగిసలాడిన సూచీలు చివరకు స్వల్ప లాభాలను సొంతం చేసుకున్నాయి. సెన్సెక్స్ 70 పాయింట్లకు పైగా లాభపడగా.. నిఫ్టీ 10,100 మార్క్‌ను నిలబెట్టుకుంది. అంతర్జాతీయ సంకేతాలు, అమ్మకాల ఒత్తిడితో ఈ ఉదయం సూచీలు నష్టాలతో ప్రారంభమయ్యాయి. ఆరంభ ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 100 పాయింట్లు కోల్పోగా.. నిఫ్టీ కూడా 10,100 వద్ద ఊగిసలాడింది. అయితే ఆ తర్వాత కాసేపటికి కోలుకున్న సూచీలు లాభాల బాట పట్టాయి. ఒకదశలో సెన్సెక్స్ 150 పాయింట్లకు పైగా లాభంతో ట్రేడ్ అయ్యింది. కానీ చివరి గంటల్లో మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో సూచీలు ఆరంభ లాభాల్లో కొంత కోల్పోయాయి. దీంతో మంగళవారం నాటి ట్రేడింగ్‌లో స్టాక్‌మార్కెట్లు స్వల్ప లాభాలతో సరిపెట్టుకున్నాయి.




# రాష్ట్రాభివృద్ధిలో డబుల్ డిజిట్ గ్రోత్ సాధించాలి

## జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్



విశాఖపట్నం : వ్యవసాయ అనుబంధ రంగాల శాఖలు ఆయా రంగాలలో అభివృద్ధిని సాధించి డబల్ డిజిట్ గ్రోత్‌ను పెంచాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఎటిఎంఎ) గవర్నింగ్ బోర్డు సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న ఆత్మ గవర్నింగ్ బోర్డు సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవసాయం మరియు అనుబంధ రంగాల అభివృద్ధిని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని, డబల్ డిజిటల్ గ్రోత్ మిగతా రాష్ట్రాలతో పోల్చుకుంటే మన జిల్లాలో పెరుగుదల బాగానే ఉన్నదన్నారు.

అయినప్పటికీ దీనిని ఇంకా రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక అభివృద్ధికి సంబంధించి చేపట్టాల్సిన చర్యలపై నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేసి నాలుగు రోజులో ప్రణాళికలు సమర్పించాలని అన్నారు. రైతులకు మేలు జరిగేలా లాభాలను పెంచేందుకు కృషి చేయాలన్నారు.

వ్యవసాయ రంగాలలో ఆధునిక శాస్త్ర అభివృద్ధి పనులు అనుకరించడం, తద్వారా అధిక రాబడి రాబట్టే విధంగా కృషి చేయాలన్నారు.

రైతు అభివృద్ధికి తగిన ప్రణాళికలు సిద్ధం చేసుకుని వస్తే వాటిని పరిశీలించి వారం రోజులలోగా నిధులు విడుదల రంగం సిద్ధం చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ అన్నారు.

ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ కెసిహెచ్ అప్పలస్వామి నాయుడు మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ అనుబంధ రంగ శాఖలలో రైతు ప్రదక్షిణ క్షేత్రాలు, శిక్షణ కార్యక్రమాలు, విజ్ఞాన యాత్రలు, రైతు శాస్త్రవేత్తల చర్చాగోష్టి, తదితర అంశాలపై సదస్సులు నిర్వహింపబడతాయన్నారు. ఏజెన్సీ ప్రాంత మండలాలలో పండిస్తున్న పంటలు రాజ్‌మా, రాగి, నైజర్, గోధుమ, వేరుశనగ తదితర వాణిజ్య పంటలకు సంబంధించి శాస్త్రవేత్త డాక్టర్ జోగినాయుడు సేంద్రీయ విధానం ద్వారా ఆధునిక పద్ధతులలో అధిక దిగుబడులను పెంచే విధంగా తీసుకుంటున్న చర్యలు గూర్చి వివరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్-2 డా. సిరి, వ్యవసాయ శాఖ జెడి శివ ప్రసాద్, సెరికల్చర్ జెడి పరమేశ్వరి, మత్స్యశాఖ జెడి కోటేశ్వరరావు, ఉద్యానవన శాఖ ఎడి శైలజ, ఎపిఎంఐపి ప్రాజెక్ట్ డైరెక్టర్, కృషి విజ్ఞాన కేంద్రం, ఆర్ఎఆర్ఎస్, మహిళా రైతు ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com